

దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States



స్వదేశాగమన శుభాకాంక్షలు

అమెరికా నుండి నేడు స్వదేశానికి వస్తున్న మా కుటుంబాల పెద్దలు, కార్మిక, పేద వర్గాల ఆత్మబంధువు
శ్రీ వీర్ల ప్రకాష్ రావు
దంపతులకు స్వాగతం...
సుస్వాగతం.
వీర్ల కుటుంబ సభ్యులు
పటాన్ చెరువు - నందివాడ




సంపుటి : 24 | సంచిక : 107 | ది.25-6-2025 | విజయవాడ | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## తెలంగాణ అనుమానాలు

# నివృత్తి చేయాలి

## - మంత్రులకు చంద్రబాబు ఆదేశం

**● కేబినెట్ సమావేశం తర్వాత మంత్రులతో రాజకీయ అంశాలపై చర్చించిన సీఎం చంద్రబాబు ● పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై అనుమానాలు నివృత్తి చేయాలని ఆదేశం**



**అమరావతి,జూన్ 24 (వార్తాప్రభ) :** పోలవరం - బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై తెలంగాణకు ఉన్న అన్ని అనుమానాలు నివృత్తి చేయాలని మంత్రులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. కేబినెట్? భేటీ అనంతరం మంత్రులతో మాట్లాడుతూ పోలవరం బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు ద్వారా వరద జలాల్ని మాత్రమే వాడుకుంటున్నామన్న ఆయన దీనిపై తెలంగాణకు ఎటువంటి నష్టమూ లేదని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో 42 అజెండా అంశాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అజెండా అంశాల అనంతరం రాజకీయ అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. తెలంగాణలో అనుమతులు లేకుండా ఎన్నో ప్రాజెక్టులు చేపట్టినా మనం అభ్యంతరం చెప్పలేదని అన్నారు. పోలవరం - బనకచర్లపై నేతలంతా మాట్లాడాలని సీఎం సూచించారు. కేవలం రాజకీయం కోసమే తెలంగాణలో కొందరు అభ్యంతరాలు చెప్తున్నారని విమర్శించారు. ప్రజలకు వాస్తవాలు వివరించాల్సిన బాధ్యత మంత్రులు, నాయకులపై ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు.

**కేంద్రం జోక్యం కూడా అవసరం:** పోలవరం - బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుకు అవసరమైతే కేంద్రం జోక్యం కూడా అవసరమని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. విషయం అర్ధమయ్యేలా చెప్పేందుకు అవసరమైతే కేంద్రం ద్వారా ఓ సమావేశం కోరదామని అన్నారు. సున్నితమైన పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై నేతలు పూర్తి అవగాహనతో జాగ్రత్తగా మాట్లాడాలని సీఎం దిశ నిర్ధేశం చేసారు. ధరల స్థిరీకరణ నిధి ద్వారా పొగాకు ను ఇంత పెద్దమొత్తంలో కొనుగోలు చేయటం దేశ చరిత్రలో ఇదే ప్రథమం అని చంద్రబాబు వెల్లడించారు. వాణిజ్య పంటలని కొనుగోలు చేసింది కూడా మన రాష్ట్రమేనని సీఎం ప్రస్తావించారు. ప్రజలకు ఈ విషయం మాత్రం చెప్పుకోలేక పోతున్నామని తెలిపారు. అమరావతిలో వివిధ కార్యక్రమాల నిర్వహణకు ప్రభుత్వ పరంగా కన్వెన్షన్ కేంద్రం ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. టెంపుల్ టూరిజంతో పాటు రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మచిలీపట్నం బీచ్ ఫెస్టివల్ సక్సెస్?పై సీఎం ప్రశంసించారు. ఈ తరహా కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహిస్తూ రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధికి కృషి చేయాలని సీఎం చంద్రబాబు తెలిపారు.

# అమరావతిలో మరోసారి ల్యాండ్ పూలింగ్

## గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన రాష్ట్ర క్యాబినెట్



**అమరావతి,జూన్ 24 (వార్తాప్రభ) :** ఏపీ రాజధాని అమరావతిలో మరోసారి ల్యాండ్ పూలింగ్ కి ప్రభుత్వం సిద్దమైన సంగతి తెలిసిందే. మంగళవారం జరిగిన కేబినెట్ భేటీలో ఇందుకు ఆమోదం తెలిపింది ఏపీ కేబినెట్. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి కీలక వ్యాఖ్యలు చేశారు.ఏపీ సీఆర్డీఏ ల్యాండ్ పూలింగ్ స్కిం ప్రకారం మరో విడత భూ సమీకరణకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు.అమరావతిలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్పోర్ట్...విద్యా సంస్థలు.. ఆసుపత్రులు అందించే విధంగా భవిష్యత్ అవసరాల కోసం ల్యాండ్ పూలింగ్ జరుగుతుందని మంత్రి పార్థసారధి అన్నారు. 2015 లో కూడా 35 వేల ఎకరాల ల్యాండ్ పూలింగ్ జరిగిందని.. అసైన్మెంట్ భూముల విషయంలో స్థానిక అధికారులుతో విచారణ తర్వాత భూ సమీకరణ జరుగుతుందని అన్నారు. అన్ని నియమ నిబంధనలు ప్రకారం ఆధార్ , పాస్ పోర్ట్ వివరాల ఆధారంగా ల్యాండ్ పూలింగ్ జరుగుతుందని మంత్రి పార్థసారధి స్పష్టం చేశారు. రైతులకు సంబంధించి ల్యాండ్ పూలింగ్ కు భూములు ఇచ్చే వారికి మెరుగైన ప్యాకేజ్ అందిస్తున్నామని అన్నారు. ఈ ఏడాదిలో 25 క్యాబినెట్ సమావేశాలు జరిగాయని, కొన్ని వందల నిర్ణయాలు ఇప్పటి వరకు తీసుకున్నామని మంత్రి పార్థసారధి తెలిపారు. గతంలో లాగా సీఎంకు ఇష్టం వచ్చినప్పుడు కేబినెట్ పెట్టడం, సీఎంకు ఇష్టమైన ఎజెండాతో క్యాబినెట్ సమావేశాలు పెట్టలేదని అన్నారు.మంత్రుల అభిప్రాయంతో స్పష్టమైన నిర్ణయాలు తీస్కుంటున్నామని, 10 సెంట్ల స్థలం నుంచి ఎకరాల కేటాయింపు వరకు కేబినెట్ లో చర్చించి నిర్ణయం తీస్కుంటున్నామని అన్నారు. అమరావతిలో జిఎడి టవర్, హెచ్ ఓ డి టవర్లు, ఎన్సీసి, షాపూర్ జి పల్లోంజీ, ఎల్ అండ్ టీ కి టెండర్ ఆర్డర్ ఇవ్వడానికి క్యాబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు.మున్సిపల్ శాఖలో 40 టౌన్ ప్లానర్ పోస్టుల మంజూరుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి పార్థసారధి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వతోముఖ అభివృద్ధి కు చంద్రబాబు నేతృత్వంలో ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి పార్థసారధి స్పష్టం చేశారు.

# మాజీ సీఎం జగన్‌పై మరో కేసు నమోదు



**గుంటూరు,జూన్ 24 (వార్తాప్రభ) :** మాజీ సీఎం జగన్‌పై మరో కేసు నమోదైంది. గుంటూరు మిర్చి యార్డు పర్యటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈమేరకు వైసీపీ నేతలకు నల్లపాడు పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఫిబ్రవరి 19న మిర్చి రైతుల పరామర్శ కోసం జగన్ యార్డుకు వచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నా వైసీపీ నేతలు అనుమతి లేకుండా వచ్చి హడావుడి చేశారు. మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో నడిచే యార్డులో జగన్ రాజకీయ ప్రసంగాలు చేశారు. ఈ నేపథ్యంలో జగన్‌తో పాటు నేతలు అంబటి రాంబాబు, లేళ్ల అప్పిరెడ్డి, కావటి మనోహర్‌నాయుడు, మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి తదితరులపై కేసు నమోదైంది. ఇప్పటికే పోలీసులు వారికి 41ఏ నోటీసులు ఇచ్చారు. పిలిచినప్పుడు నల్లపాడు పీఎస్‌కు విచారణకు రావాలని సూచించారు. రెంటపాళ్ల పర్యటనలో సింగయ్య అనే వ్యక్తి మృతిపై ఇప్పటికే జగన్‌పై కేసు నమోదైన విషయం తెలిసిందే.

# మళ్లీ తెలంగాణకు ఐఏఎస్ ఆమ్రపాలి

**అమరావతి,జూన్ 24 (వార్తాప్రభ) :** ఐఏఎస్ అధికారి ఆమ్రపాలి కి క్యాట్ శుభవార్త చెప్పింది. ఏపీ నుంచి తిరిగి మళ్లీ తెలంగాణకు కేటాయించింది. ఈ మేరకు మంగళవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, ఏడాది క్రితం ఏపీ, తెలంగాణ కేడర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. తెలంగాణలో పనిచేస్తున్న ఏపీ కేడర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను ఆంధ్రప్రదేశ్లో రిపోర్టు చేయాలని ఆదేశించింది. తమను తెలంగాణకే కేటాయించాలన్న పలువురి అభ్యంతరాలనూ తోసిపుచ్చింది. కేంద్రం ఆదేశాలతో తెలంగాణలో పనిచేస్తున్న ఐఏఎస్ అధికారులు ఆమ్రపాలి కాట, రొనాల్డ్ రోస్, వాకాటి కరుణ, వాణీప్రసాద్, ప్రశాంతి ఏపీలో విధులు నిర్వర్తించారు. తాజాగా మళ్లీ ఆమ్రపాలిని తెలంగాణకు కేటాయించడం చర్చనీయాంశంగా మారింది. తెలంగాణలో ఆమ్రపాలి కాట గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్గా పనిచేశారు.

# జనం మరిచిపోతారనే జగన్ తంటాలు: షర్మిల

**నెల్లూరు,జూన్ 24 (వార్తాప్రభ) :** ఎన్నికల్లో వైసీపీ ఓడిపోయాకే మాజీ సీఎం జగన్ ప్రజల్లోకి వస్తున్నారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల అన్నారు. ఉనికి కోసం బలప్రదర్శనలు చేస్తున్నారని.. జనం మరిచిపోతారనే ఈ తంటాలు పడుతున్నారని ఎద్దేవా చేశారు. నెల్లూరులో మీడియాతో షర్మిల మాట్లాడారు. జగన్ వాహనం కింద పడి సింగయ్య అనే వ్యక్తి చనిపోవడం దురదృష్టకరం. జగన్ దీన్ని గమనించకపోవడం బాధాకరం. ఈ ఘటనను ఫేక్ అనడం తప్పు. మానవత్వం గురించి మాట్లాడే హక్కు ఆయనకు లేదు. ప్రజలను చంపుతున్నా జగన్ పర్యటనలకు ఎందుకు అనుమతి ఇస్తున్నారు?అసెంబ్లీ వేదికగా ఆయన పోరాటాలు చేయాలి. అక్కడికి వెళ్లే దమ్ములేకే బయట మాట్లాడుతున్నారని షర్మిల విమర్శించారు.

# భవన నిర్మాణాల నిబంధనలు సరళతరం

**● రాష్ట్ర పురపాలక & పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ**



**అమరావతి, జూన్ 24 (వార్తాప్రభ) :** భవన నిర్మాణాల నిబంధనలు సరళతరం చేసే విధంగా పలు నిర్ణయాలకు క్యాబినెట్ ఆమోదం తెల్పినట్లు రాష్ట్ర పురపాలక & పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ చిన్న భవనాలకు అనుమతులు మరియు సెట్ బ్యాక్ విషయాల్లో వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. గతంలో 5 అంతస్తులు, ఆపై అంతస్తుల భనాలకు నిబంధనలను చాలా సరళతరం చేయడం జరిగిందని, అయితే ఇప్పుడు 5 అంతస్తుల్లోపు భవనాలకు కూడా నిబంధలను సరళతరం చేయడం జరిగిందన్నారు. భవన నిర్మాణానికి 10 శాతం ఏరియాని తనఖా పెట్టి, నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు చేసుకోవచ్చని, ప్రభుత్వ భూముల విషయంలో అఫడవిట్ దాఖలు చేస్తే సరిపోతుందన్నారు. అన్ని సెట్ బ్యాక్స్ నియమాలకు అనుగుణంగా ఉంటే, గ్రౌండు నుండి 3 మీటర్ల పైబడిన భవనాలకు 1.5 మీటర్ల బాల్కనీకి అనుతిచ్చామన్నారు. అన్ని గృహ, వాణిజ్య సముదాయాల్లో సిసి టివిలను తప్పని సరి చేశామన్నారు. పరిశ్రమలకు సంబందించి నాన్ రెడ్ క్యాటగిరీలో 9 మీటర్లు మరియు రెడ్ క్యాటగిరీలో 12 మీటర్ల రహదారులు ఉండాలన్నారు. అపార్టుమెంట్స్ రెండు బ్లాక్ల మధ్య దూరం సెట్ బ్యాక్ ప్రకారం ఉండాలన్నారు. సెక్యూరిటీ పోస్టు నిర్మాణానికి అధికారికంగా అనుమతి ఇచ్చామన్నారు. సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ భవనానికి వెనుకవైపు ఉండాలన్నారు. రహదారుల విస్తరణలో స్థలం కోల్పోయిన వారికి టిడిఆర్ బాండ్లు ఇస్తున్నామని, ఈ బాండుతో అదే భవనంపై మరో అంతస్తు నిర్మించుకునేందుకు అనుమతి అవసరం లేదన్నారు. బిల్డర్లు, డవలపర్ల లైసెన్సు మూడు సంవత్సరాలు ఉండే విధంగా అనుమతించడం జరిగిందన్నారు. 50 చ.మీ. విస్తీర్ణంలో నిర్మించే జీ, జీ ప్లస్ వన్ భవనాలకు కేవలం ఒక్క రూపాయి ఫీజు మాత్రమే చెల్లించి అనుమతి తీసుకోవచ్చన్నారు. అన్నదమ్ములకు సంబందించి ముందు,వెనుక వచ్చే స్థలాలకు 100 స్క్వేర్ మీటర్ల స్థలానికి 2 మీటర్లు, 100 స్క్వేర్ మీటర్లు పైబడిన స్థలానికి 3.6 మీటర్లు దారి ఉంటే సరిపోతుందన్నారు


## ప్రకటన

**మహారాజశ్రీ ప్రిన్సిపల్ ఫ్యామిలీ కోర్టు, విజయవాడ**
Cr/M.P.No's 1067/2024
మరియు 1068/2024
in
F.C.O.P.No : 448/2022
Between:
1. ఓశెట్టి జీవని శివ నాగదుర్గ
2. ఓశెట్టి ధాన్విత నేహాశ్రీ
3. ఓశెట్టి వినయ్ వైభవ్ రాజ్
------పిటీషనర్లు
మరియు
ఓశెట్టి త్రినాధ్ ------రెస్పాండెంట్
రెస్పాండెంట్ అడ్రస్
ఓశెట్టి త్రినాధ్, S/o (లేటు) దేవుడు C/o ఓశెట్టి యరమ్మ, డోర్ నెం. 23 -14-12/1, చిన్నమ్మ వారి వీధి, 1 టౌన్ పి.ఎస్. వద్ద, విశాఖపట్నం-530001, విశాఖ జిల్లా
సెల్ : 9963532583

పైన తెలిపిన పిటిషన్లు నందు రెస్పాండెంట్‌కు నోటీసు నిమిత్తము పైన తెలిపిన శ్రీ కోర్టు లో 3-7-2025 తేదిన వాయిదా ఉంది. సదరు వాయిదాకు శ్రీ కోర్టు వారి ఎదుట ఇందలి ప్రతివాది ప్రత్యక్షంగా గానీ, మీ న్యాయవాది ద్వారా గాని ఉదయం 10.30 గం॥లకు హాజరు కాగలరు. లేనిచో మీకు వ్యతిరేకముగా తీర్మానించబడునని తెలియపరచటమైనది.
శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు అనుసరించి..
వాయిదా తేదీ : 3-7-2025

ఇట్లు
M.SATYANARAYANA
M.A., LL.M., PGD. H.R.M.
Advocate
9-60-74, Ganapathi Rao Road
Kothapet, Vijayawada-1
Cell : 9848214171
స్థలం : విశాఖపట్నం
తేది : 24-6-2026



## ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయాయి

పెదన మండలం చేవేంద్ర గ్రామానికి చెందిన భీమన బోయిన శివరాం అనే నేను 21-6-2025 వ తేదీన ఆర్ వి కె ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ (ప్రస్తుత కంపెనీ పేరు - మనిరా ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్) కు సంబంధించిన ఒరిజినల్ ల్యాండ్ డాక్యుమెంట్స్ తో పెదన మండలం కొంకేపూడి నుంచి బైక్ పై జిరాక్స్ తీయడానికి పెదన వెళుతుండగా జారీ పడిపోయాయి. సదరు డాక్యుమెంట్స్ నెంబర్స్.. 1596/2000, 1542/2000,1549/2000, 1538/2000, 279/2004, 8/2005. ఈ సంఘటనపై పెదన పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఇవి దొరికిన వారు భీమనబోయిన శివరామ్ సెల్ : 9491755688 కు అందజేయవలసిందిగా కోరుతున్నాము.


# రైతుల కోసం కాంగ్రెస్ తప్ప ఏ పార్టీ ఆలోచన చేయలేదు

**● వ్యవసాయం అంటే కాంగ్రెస్.. కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం ● రైతుబంధు పేరుతో టి ఆర్ ఎస్ అరకొర డబ్బులు వేసింది.. మిగిలినవన్నీ ఎత్తేసింది ● సెక్రటేరియట్ వద్ద సభ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**



**హైదరాబాద్,జూన్ 24 (వార్తాప్రభ) :** రైతుల కోసం ఈ దేశంలో కాంగ్రెస్ పార్టీ తప్ప మరే పార్టీ ఆలోచన చేయలేదని, రైతులను ప్రేమించలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఆయన సెక్రటేరియట్ వద్ద ఏర్పాటుచేసిన సభలో ప్రసంగించారు. రైతులు సాగు చేసుకునేందుకు ఈ దేశంలో బహుళార్థక సార్ధక ప్రాజెక్టులు నిర్మించింది , రైతుల కోసం ఉచిత కరెంటు, రైతులు పండించే పంటకు మద్దతు ధర, బ్యాంకులు తప్పనిసరిగా రైతులకు రుణాలు ఇవ్వాలన్న నిబంధన పెట్టింది, వ్యవసాయంలో రెట్టింపు దిగుబడులు సాధించేందుకు హరిత విప్లవం వంటి గొప్ప గొప్ప కార్యక్రమాలను ఈ దేశంలో చేపట్టింది కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు తప్ప మరే ప్రభుత్వాలు చేయలేదని, రైతులను కాంగ్రెస్ పార్టీ ప్రేమించినంతగా మరే పార్టీ దగ్గరకు తీసుకోలేదని డిప్యూటీ సీఎం అన్నారు. వ్యవసాయం అంటేనే కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం అన్నారు. కేవలం తొమ్మిది రోజుల్లో రైతు భరోసా నిధులు 9 వేల కోట్ల రూపాయలు రైతులు ఖాతాల్లో జమ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఈరోజు దేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగిన సందర్భం అని హర్షం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యం లో ప్రజా ప్రభుత్వ క్యాబినెట్ సమిష్టి నిర్ణయంతో 70 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి తొమ్మిది రోజుల్లో 9,000 కోట్లు జమ చేశాం అని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ దేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకువెళ్లాలని, ఈ దేశంలో అద్భుతాలు సృష్టించాలని కలలుగన్న దేశం కోసం ప్రాణాలు అర్పించిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సాక్షిగా రైతులు పండుగ చేసుకోవడం సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ఇరవై ఒక్క వేల కోట్ల రైతుల రుణమాఫీ చేశాం దేశంలోని ఏ ప్రభుత్వము ఈ సాహసం ఇప్పటివరకు చేయలేదు అన్నారు. భూమిలేని నిరుపేద రైతు కూలీలకు సంవత్సరానికి 12,000 చొప్పున వారి ఖాతాల్లో జమ చేస్తున్నాం అని అన్నారు. 10 సంవత్సరాల పాటు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన టిఆర్ఎస్ పాలకులు రైతు బంధు పేరిట అరకొర నిధులు జమ చేసి వడ్డీ లేని రుణాలు, పావలా వడ్డీకే రుణాలు, డ్రిప్పు, స్ప్రింక్లర్లు, మద్దతు ధర, పండిన పంటకు బోనస్, పంట నష్ట పరిహారం వీటన్నిటిని నిలిపివేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతు రుణమాఫీ చేపట్టాం, రైతు భరోసా ఇస్తూ కూడా డ్రిప్పు, స్ప్రింక్లర్లను ఇస్తున్నాం, పంట నష్టం జరిగితే పరిహారం అందిస్తున్నాం, రైతులకు ఆధునిక యంత్ర పరికరాలు పంపిణీ చేస్తున్నాం రైతుల కోసం కావలసిన అన్ని సౌకర్యాలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్ప మరో ప్రభుత్వం ఈ రాష్ట్రంలో చేయలేదు, చేయబోరు అన్నారు. ఈనెల 16న అగ్రికల్చర్ యూనివర్సిటీలో సీఎం రేవంత్ రెడ్డి తొమ్మిది రోజుల్లో రైతు భరోసా కింద 9వేల కోట్లు జమ చేసి ఈనెల 24న పెద్ద ఎత్తున పండుగ చేస్తామని ప్రకటించారు అన్నట్టుగానే మాట నిలబెట్టుకున్నాం, రైతుల పండుగకు కారణమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని డిప్యూటీ సీఎం కోరారు.

# వైసీపీ లో చేరబోతున్న టీడీపీ కీలక నేత..?

## -ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు సరికొత్త మలుపులు చోటుచేసుకుంటున్నాయి



**అమరావతి,జూన్ 24 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి చేసుకున్న వేళ, రాజకీయ రంగంలో కీలక పరిణామాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా పార్టీ మార్పుల అంశం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.వైసీపీ అధినేత వైఎస్ జగన్ సొంత జిల్లైన కడపలో టీడీపీకి సుదీర్ఘకాలంగా బలంగా నిలిచిన సుగవాసి కుటుంబం ఇప్పుడు వైసీపీ కండువా కప్పేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సోషల్ మీడియా లో వార్తలు జోరుగా నడుస్తున్నాయి.

**కూటమికి ఏడాది పూర్తి..వైసీపీ లో వలసల పర్వం మొదలు..?**

సుగవాసి పాలకొండ్రాయుడు 1978లో జనతా పార్టీ తరపున రాయచోటిలో ఎమ్మెల్యేగా గెలవగా, అనంతరం స్వతంత్ర అభ్యర్థిగా కూడా విజయం సాధించారు. 1984లో టీడీపీలో చేరిన తరువాత రాయలసీమ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. రాజంపేట ఎంపీగా, రాయచోటి ఎమ్మెల్యేగా అనేక విజయాలు సాధించారు. వారసుడిగా మిగిలిన బాలసుబ్రమణ్యం 2024 ఎన్నికల్లో రాజంపేట నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన తరువాత పార్టీకి దూరమయ్యారు. ఇక ఇప్పుడు పార్టీ పై అసంతృప్తితో పార్టీకి రాజీనామా చేస్తూ చంద్రబాబుకు లేఖ రాసినట్లు తెలుస్తోంది. నిజానికి ఆయన వైసీపీ నేతలతో సంప్రదింపుల అనంతరం రాజీనామా చేసినట్లు ప్రచారం సాగుతోంది.బలిజ సామాజిక వర్గంలో తనదైన ప్రాధాన్యం ఉన్న సుగవాసి కుటుంబాన్ని పార్టీలోకి తీసుకోవడం ద్వారా, రాయలసీమలో సామాజిక సమీకరణాలను బలోపేతం చేసేందుకు వైసీపీ ప్రయత్నిస్తోంది. బాలసుబ్రమణ్యంకు రాజంపేట ఎంపీ టికెట్ హామీ ఇచ్చినట్లు సమాచారం, ఇక మిథున్ రెడ్డి పీలేరు నుంచి పోటీ చేసే అవకాశం ఉందని ప్రచారం. అయితే ఈ తరుణంలో జనసేన కూడా సుగవాసిని తమ పార్టీలో చేర్చుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కొందరు నేతలు మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్నారని సమాచారం. కానీ సుగవాసి మద్దతుదారులు మాత్రం కూటమిలో ఇతర పార్టీలలో చేరే ఆస్కారమే లేదని స్పష్టం చేస్తున్నారు. వచ్చే వారం జగన్‌తో భేటీ అనంతరం అధికారికంగా వైసీపీలో చేరిక ఖరారవుతుందని భావిస్తున్నారు. మరి పాలకొండ్రాయుడు ఫైనల్ గా ఏ నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను దూషించిన వారిపై చర్యలు తీసుకోవాలి




**విస్సన్నపేట,జూన్ 24 (వార్తాప్రభ) :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత పోస్టులు పెట్టిన వ్యక్తిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని వైసిపి జిల్లా లీగల్ సెల్ నాయకులు శిరసాని వజ్ర ఏలి సూర్యప్రకాశరావు ( లాయర్ ప్రకాష్ ) ఆధ్వర్యంలో విస్సన్నపేట పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నెరుసొటి నాగమల్లేశ్వర కోటేశ్వరరావు దంపతులు మండల పార్టీ అధ్యక్షులు ఓలేటి దుర్గారావు, ఎంపీటీసీ గద్దల మల్లయ్య జిల్లా నాయకులు పి లక్ష్మయ్య, ఎం జయరాజు, పట్టణ పార్టీ అధ్యక్షులు ఎన్ వి కుటుంబరావు,లెక్కలర జయకర్, వైసీపీ సీనియర్ ఎస్ సి నాయ కులు భాస్కర రావు పుట్రేల, మంగయ్య కొండ వర్మ, ముస్లిం నాయ కులు కోప్షన్ నెంబర్ దస్తగిరి కాలేషా కాపు నాయకులు రామవరపు శ్రీనివాసరావు, రెడ్డి నటరాజు శీలం శ్రీను , బీసీ నాయకులు బోనం మహేశ్వరరావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి ప్రేమ ప్రవాహినికి భారీ స్వాగతం



**విస్సన్నపేట,జూన్ 24 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో శ్రీ సత్య సాయి ప్రేమ ప్రవాహిని రథం పురవీధులలో ఊరేగింపుగా వెళ్లడం జరిగింది. శ్రీ సత్య సాయి బాబా భక్తులు వందలాదిమంది గడపగడపకు పవిత్ర జలాన్ని ఆరబోసి నారికేలాలను కొట్టి పసుపు కుంకుమలతో పాటు సుగంధాది పరిమళాలు వెదజల్లే పూలతో భారీ స్వాగతం పలికారు.

## జిరాక్స్ ఇంజనీర్ వాసిరెడ్డి శ్రీధర్ కు ఘన నివాళులు



**గుంటూరు, జూన్ 24 (వార్తాప్రభ) :** కొన్ని దశాబ్దాలుగా స్థానిక జర్నలిస్టు సోదరులకు అత్యంత సన్నిహితులైన గుంటూరుకు చెందిన జిరాక్స్ ఇంజనీర్ వాసిరెడ్డి శ్రీధర్ (56) ఇటీవల కన్నుమూశారు. వీరికి ఒక కుమార్తె. శ్రీధర్ నివాసగృహంలో మంగళవారం జరిగిన దశదిన కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు నిమ్మరాజు చలపతిరావు, గింజుపల్లి భాస్కర్, స్థానిక ప్రముఖులు వాసిరెడ్డి జయరామయ్య, లంకా రవి, మిత్రులు, బంధుమిత్రులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. శ్రీధర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

## మైలవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు కేంద్ర ప్రభుత్వ నుంచి రీసెర్చ్ గ్రాంటు మంజూరు



**మైలవరం,జూన్ 24 (వార్తాప్రభ) :** స్థానిక డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రీసెర్చ్ గ్రాంటు కింద రూ. 31.50 లక్షలు మంజూరు అయ్యాయని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఇల్ల రవి మంగళవారం తెలిపారు. కృష్ణ యూనివర్సిటీ పరిధిలోని కళాశాలకు అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ ద్వారా మేజర్ రీసెర్చ్ ప్రాజెక్ట్ నిమిత్తం ఈ గ్రాంట్ మంజూరైనట్లు తెలియజేశారు.తూర్పు కనుముల్లో గల ఆర్కిడ్ మొక్కల ప్రస్తుత స్థితి వాటిలో అణుజీవ శాస్త్ర మరియు మొక్కలలో గల ఔషధ గుణాలు అధ్యయనం అనే అంశంపై రీసెర్చ్ ప్రాజెక్ట్ కోసం భారత ప్రభుత్వం గ్రాంట్ మంజూరు చేసినట్లు వెల్లడించారు.ఈ ప్రాజెక్టు వృక్షశాస్త్ర అధ్యాపకులు డా.జె.రాముడు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ప్రాజెక్టు కాలపరిమితి మూడు సంవత్సరాలు ఉంటుందని ఈ రీసెర్చ్ ద్వారా ఆర్కిడ్ మొక్కలలో గల ఔషధ గుణాలు అధ్యయనం ద్వారా మానవాళికి ఉపయోగపడుతుందన్నారు.ఈ ప్రాజెక్టు రావటం కళాశాలకు గర్వకారణమన్నారు. భారత ప్రభుత్వం అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ ద్వారా మేజర్ రీసెర్చ్ ప్రాజెక్ట్ కోసం వృక్ష శాస్త్ర అధ్యాపకుడు డా.జె.రాముడి కి గ్రాంట్ రావడం సంతోషంగా ఉందన్నారు.ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి. రంగారావు, డా. మెండ దేవానంద్ కుమార్, ఎం. శ్రీనివాసరావు, డా.వి. ఫణి కుమార్, డాక్టర్ ఎన్. వెంకటాద్రి, వి.ఉమాలక్ష్మి, సుభాషిని , హరి బాబు ఇతర అధ్యాపకులు మరియు అధ్యాపకే తర సిబ్బంది రాముడి ని అభినందించారు.

## వాయిదా పడిన సామాజిక తనిఖి ప్రజా వేదిక

**జి.కొండూరు,జూన్ 24 (వార్తాప్రభ) :** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో నేడు జరగాల్సిన సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని అనివార్య కారణాలవల్ల వాయిదా పడినట్లు ఎంపీడీవో బి.వి.రామకృష్ణ నాయక్ మంగళవారం ప్రకటనలో తెలిపారు.జి.కొండూరు మండలంలోని 22 గ్రామ పంచాయతీల పరిధిలో జరిగిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై ది. 07-06-2025 నుంచి 22-06-2024 వరకు ఆడిట్ బృందాలు గ్రామాల వారీగా సామాజిక తనిఖీ చేపట్టి ఆయా గ్రామ పంచాయితీ కార్యాలయాలలో గ్రామ సభలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అయితే జూన్ 25వ తేదీన జరగాల్సిన సామాజిక తనిఖి ప్రజా వేదిక కార్యక్రమాన్ని వాయిదా వేయడం జరిగిందని తిరిగి ఎప్పుడు నిర్వహించేది తెలియజేస్తామని ఎంపీడీవో వెల్లడించారు.

# సెల్ టవర్ ఏర్పాటు చేస్తే సహించేదిలేదు

- జి.కొండూరులో సెల్ టవర్ నిర్మాణాన్ని వ్యతిరేకి స్తూ గ్రామస్తులు ఆందోళన
- గ్రామ పంచాయితీ తీర్మానం లేకుండా సెల్ టవర్ ఎలా నిర్మిస్తారంటూ ఆగ్రహం
- గ్రామ పంచాయితీ తీర్మానం చేయలేదన్న సర్పంచ్
- టవర్ ఏర్పాటు చేసుకునేందుకు అనుమతులు ఉన్నాయంటున్న సంస్థ ప్రతినిధులు





**జి.కొండూరు,జూన్ 24 (వార్తాప్రభ) :** జనావాసాల మధ్య నిబంధనలకు విరుద్ధంగా సెల్ టవర్ ఏర్పాటు చేస్తే సహించేది లేదని స్థానిక గ్రామస్తులు హెచ్చరించారు.ఎన్టీఆర్ జిల్లా,జి.కొండూరు మండలం, జి.కొండూరు గ్రామం లో అత్కూరు రోడ్డు పక్కన ఆక్స్ ఫర్డ్ హై స్కూల్ కి వెళ్లే దారిలో నివాసాల వద్ద సెల్ టవర్ నిర్మాణాన్ని స్థానిక ప్రజలు మంగళవారం అడ్డుకున్నారు. నివాస ప్రాంతంలో ప్రమాదకర సెల్ టవర్‌ను ఏర్పాటు చేయొద్దని ఆందోళన చేపట్టారు. సెల్‌టవర్ వల్ల ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని,పిల్లలు తిరిగే ప్రదేశాల్లో ఇలాంటి టవర్లను ఏర్పాటు చేయడం సమంజసం కాదని తక్షణమే సెల్ టవర్ నిర్మాణ పనులు నిలిపి వేయాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.దీంతో సెల్ టవర్ నిర్మాణ సంస్థ ప్రతినిధులు స్థానిక పోలీసుల సాయంతో సెల్ టవర్ నిర్మాణ పనులు చేపట్టారు.పోలీసులకు స్థానికులకు వాగ్వివాదం చోటుచేసుకుంది. సెంట్రల్ గవర్నమెంట్ జి.వొ (%+.౨%) ప్రకారమే సెల్ టవర్ నిర్మాణ పనులు జరుగుతు న్నాయని పోలీసులు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు.అయినా శాంతించని స్థానికులు ఇక్కడ సెల్ టవర్ నిర్మించడానికి పర్మిషన్ ఉందా? అని ప్రశ్నించారు. గ్రామపంచాయతీ తీర్మానం లేకుండా టవర్ ఎలా నిర్మిస్తారని అన్నారు.సెల్ టవర్ నిర్మాణన్ని ఆపాలని పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) లో కలెక్టర్ కి కూడా పిర్యాదు ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. ఈలోగా గ్రామ పంచాయితీ సర్పంచ్ అరుణ అక్కడికి వచ్చి గ్రామంలో సెల్ టవర్ నిర్మాణానికి సంబంధించి పంచాయితీలో ఎలాంటి తీర్మానం చేయలేదని ఆమె వెల్లడించారు.అయితే గ్రామ పంచాయితీ నుంచి అనుమతులు లేవని నోటీసులు ఇస్తే టవర్ నిర్మాణ పనులు ఆపేస్తామని పోలీసులు సర్పంచ్ తో అన్నారు. నోటీసులు ఇవ్వడానికి కార్యదర్శి లేరని మీటింగ్ నిమిత్తం విజయవాడ వెళ్లారని సర్పంచ్ తెలిపారు దీంతో సెల్ టవర్ నిర్మాణ సంస్థ ప్రతినిధులు, స్థానికులు కలిసి జి.కొండూరు పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించారు.ఈ విషయంపై గ్రామ పంచాయతీ కార్యదర్శి ఏటుకూరి బసవలింగేశ్వరరావు ను ఫోన్ లో వివరణ కోరగా సెల్ టవర్ నిర్మాణానికి సంబంధించి పంచాయతీ నుంచి ఎలాంటి అనుమతులు లేవని తెలిపారు.

**మినిస్ట్రీ ఆఫ్ టెలి కమ్యూనికేషన్ సర్కులర్ మేరకే టవర్ నిర్మాణం జరుగుతుంది:ఎంపిడివో**

మినిస్ట్రీ ఆఫ్ టెలి కమ్యూనికేషన్ సర్కులర్ ప్రకారమే టవర్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని జి కొండూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. వి. రామకృష్ణ నాయక్ వెల్లడించారు.పంచాయతీ అనుమతులు కూడా అవసరం లేదని ఆ సర్కులర్ లో ఉన్నట్లు తెలిపారు. ఆ టవర్ వల్ల ఎలాంటి రేడియేషన్ ఉత్పన్నం కాదని, అది కేవలం మొబైల్ డేటా ట్రాన్స్ఫర్ మాత్రమేనని ఆ సర్కులర్ లో ఉన్నట్లు ఎంపీడీవో తెలియజేశారు.

# హస్తకళలపై సావనీర్ డిజైన్ పోటీలు....

- లేపాక్షి చైర్మన్ డా. పి.హరిప్రసాద్.



**విజయవాడజూన్ 24 (వార్తాప్రభ) :** చేనేత హస్త కళాకారులు, కార్మికులు, డిజైన్స్, చేతిపనుల పట్ల మక్కువ కలిగి సృజనాత్మక అభిరుచి కలిగిన ఔత్సాహికుల నుండి హస్తకళల పై సావనీర్ డిజైన్ పోటీలలో పాల్గొనేందుకు దరకాస్తులు కోరుతూ అవకాశం కల్పిస్తున్నట్లు ఆంధ్రప్రదశ్ హ్యాండీక్రాఫ్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డా. పసుపులేటి హరిప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ హ్యాండీక్రాఫ్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, స్టేట్ హ్యాండ్లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రంలోని సాంప్రదాయ హ్యాండీక్రాఫ్ట్‌లు, హ్యాండ్లూమ్స్‌లలో కొత్త సావనీర్ డిజైన్లను సృష్టించేందుకు జాతీయ డిజైన్ సంస్థ రాష్ట్ర స్థాయి డిజైన్ పోటీలను నిర్వహించన్నట్లు ఆయన తెలిపారు. 8 సంవత్సరాల వయస్సు పైబడి రాష్ట్రానికి చెందిన కళాకారులు, వీవర్స్, డిజైనర్లు, విద్యార్థులు ప్రజలు పోటీలలో పాల్గొనవచ్చునని తెలిపారు. హస్తకళలపై సామర్థ్యాన్ని పెంచడం, సాంప్రదాయ కళాకృతులు, ఆధునిక డిజైన్లను కలిపిన కొత్త ఆలోచనలను ప్రోత్సహించేందుకు పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. హ్యాండీక్రాఫ్ట్‌కు సంబంధించి ఎన్‌టిఆర్ జిల్లాకు చెందిన కొండపల్లి బొమ్మలు, అనకాపల్లి జిల్లాకు చెందిన ఎటికొప్పాకబొమ్మలు, తిరుపతి జిల్లాకు చెందిన చెక్కతో చెక్కవేతనం, కృష్ణా జిల్లాకు చెందిన కళంకారి బ్లాక్ ప్రింట్స్, శ్రీసత్య సాయిజిల్లాకు చెందిన చర్మపప్పేట్రీ అంశాలపై ధర్మవరం సిల్క్స్, ఉప్పాడ సిల్క్స్, వైస్ట్ కోట్స్, మంగళగిరి, బందర్, రాజమహేంద్రవరం, కృష్ణ, తూర్పు గోదావరి జిల్లాల హ్యాండ్లూమ్స్‌లపై పోటీలను నిర్వమిస్తున్నట్లు తెలిపారు. హ్యాండీక్రాఫ్ట్స్ ఆంధ్రప్రదేశ్ సావనీర్‌లలో న్యూమాటిక్, ఆటోమేషన్, కొత్త డిజైన్లను హ్యాండ్లూమ్స్‌లో పాల్స్, స్కార్ఫ్స్, టైస్, వైస్ట్ కోట్స్ వంటి ఉపయుక్త వస్తువులను పరిచడం చేయాలన్నదే పోటీల ప్రధాన ఉద్దేశమన్నారు. పోటీలలో వివిధ విభాగాలకు చెందిన ముగ్గురు ఉత్తమ విజేతలకు నగదు బహుమతులు ఇవ్వడం జరుగుతుందని, హ్యాండీక్రాఫ్ట్స్, హ్యాండ్లూమ్స్‌లలో ఒక్కొక్క విభాగంలో ఐదుగురు మొత్తంగా పదిమందికి మొదటి బహుమతిగా 25 వేల రూపాయలు, రెండవ బహుమతిగా 15 వేల రూపాయలు, మూడవ బహుమతిగా 10 వేల రూపాయలను పారితోషకంగా అందించడం జరుగుతుందన్నారు. జూల్కై 16వ తేదీ లోగా కొత్తగా సృష్టించిన సావనీర్ సమూనాలను రాష్ట్రంలోని సమీప లేపాక్షి, ఆప్కో షోరూమ్‌లలో సమర్పించాలన్నారు. పోటీల ప్రక్రియను లేపాక్షి వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎం విశ్వ పర్యవేక్షిస్తారన్నారు. ఇతర వివరాలకు లేపాక్షి వెబ్ సైట్ https://lepakshihandicrafts.gov.in ఆప్కో వెబ్ సైట్ https://www.apcofabrics.com ను సందర్శించవచ్చునని లేపాక్షి చైర్మన్, పసుపులేటి హరిప్రసాద్ ఆ ప్రకటనలో తెలిపారు.

# పేద విద్యార్థుల సంక్షేమానికి ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ చేయూత

- యంగ్ ఇండియన్స్ ట్రస్టు కు రూ.5 లక్షల విరాళం



**కాకినాడ,జూన్ 24 (వార్తాప్రభ) :** ప్రతిభ కలిగి, ఆర్థిక సదుపాయం లేక పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం కూడదనే లక్ష్యంతో వారికి అండగా ఉండి, అన్ని విధాల ప్రోత్సహించేందుకు కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ముందుకు వచ్చి తనవంతు సహాయం అందజేశారు.. వివరాల్లోకెళ్తే ప్రతిభ కలిగిన పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు యంగ్ ఇండియన్స్ ట్రస్టు అనే సంస్థ ప్రతి యేటా దాత సహకారంతో పేద విద్యార్థులకు మెరిట్ స్కాలర్షిప్ లు అందజేయడంతో పాటు, ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం అందజేస్తుంది.పార్టీలు, ప్రాంతాలకు అతీతంగా గత ఏడాదిగా ప్రతిభ కలిగిన విద్యార్థులను, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తన వంతు సహాయం చేస్తున్న కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ను గత వారం యంగ్ ఇండియన్స్ ట్రస్టు ప్రతినిధులు కాకినాడ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా కలిసి తమ సంస్థ చేపడుతున్న కార్యక్రమాలను వివరించి, పేద విద్యార్థులకు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై వెంటనే స్పందించిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ అప్పటికప్పుడు యంగ్ ఇండియన్స్ ట్రస్టుకు రూ.5 లక్షల సహాయాన్ని ప్రకటించాగా యంగ్ ఇండియన్స్ ట్రస్టు ప్రతినిధులకు రూ. 5 లక్షల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఆయన ఐదేళ్లుగా సంస్థ చేపడుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకుని, భవిష్యత్తులో కూడా తన సహకారం కొనసాగుతుందని తెలిపారు.పేద విద్యార్థులను ఆదుకునేందుకు సహకారం అందజేసిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కు యంగ్ ఇండియన్స్ ట్రస్టు ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు నాగడమూడి సత్యనారాయణ (రాజు), బాధం ఆనంద కుమార్,రాగాల ఉమామహేశ్వరరావు, కోన వెంకట్, కొండలరావు,వెంకట్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నిందితుడు సుధీర్ నీ తక్షణమే అరెస్టు చేయాలి చేయాలి



**తిరువూరు,జూన్ 24 (వార్తాప్రభ) :** సోషల్ మీడియా వేదికగా బాబాసాహెబ్ అంబేద్కర్ ను సోషల్ మీడియా ఇన్ స్ట్రాగ్రామ్ ఇంస్టాగ్రామ్ లో అసభ్య పదజాలంతో దూషించిన సుధీర్ బాబుపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ తిరువూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన వైసీపీ నాయకులు.. అనంతరం కౌన్సిలర్ మోదుగు ప్రసాద్ మాట్లాడుతూ సుధీర్ బాబు 1432 ఇంస్టాగ్రామ్ నుండి భారత రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి చెప్పులు వేసి అంబేద్కర్ విగ్రహం విరగదీసే ఫోటోలు పోస్ట్ చేసి మాల మాదిగల మహిళల జీవన విధానాన్ని దూషిస్తూ అవమానపరిచే విధంగా పోస్టులు పెట్టి సుధీర్ అనే వ్యక్తి సభ్య సమాజం తల దించుకునేలాగా వ్యవహరిస్తున్నాడు మాల మాదిగల ఇప్పుడే సమాజంలో అందరూ కలిసి పోయి జీవనం సాగిస్తున్నారు అంతేకాకుండా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని దూషిస్తూ పోస్టులు పెట్టిన సుధీర్ ని తక్షణ అరెస్టు చేయాలి కూటమి ప్రభుత్వం వైసీపీ సోషల్ మీడియాలో ఏదైనా చిన్న పోస్టు పెడితే అది అసభ్యంగా ఉందని అరెస్టు చేసే ప్రభుత్వం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అవమానపరుస్తూ పోస్టులు పెట్టిన సుదీర్ ని అరెస్టు చేసి కచ్చితంగా కఠినంగా శిక్షించాలి అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రభుత్వ పాలకులు ముందుకు రావాలని తెలియజేశారు

# ఎస్సీ కమిషనర్ జవహార్ ను కలిసిన గన్నవరం నాయకులు



**గన్నవరం, జూన్ 24 (వార్తాప్రభ) :** గన్నవరం గ్రామ పంచాయతీ సర్పంచ్ నిడమర్తి సౌజన్య , బీజేపీ నాయకులు నిడమర్తి నాగేశ్వరావు , పి ఆర్ కె ఫౌండేషన్ చైర్మన్ & టీడీపీ సౌత్ ఆఫ్రికా దేశ అధ్యక్షుడు పారా రామకృష్ణ ఈ రోజు విజయవాడ లోని ఆంధ్రప్రదేశ్ ఎస్సి కమిషన్ కార్యలయం లో ఎస్సి కమిషన్ చైర్మన్ శ్యాముల్ జవహర్ ని ఎన్డిఏ కూటమి లో భాగంగా మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు నాగేశ్వరావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో ఎస్సి ల యొక్క స్థితిగతుల గురించి శ్యాములు జవహర్ తో చర్చించడం జరిగింది. శ్యాముల్ జవహర్ కలిసిన వారిలో ఏఎన్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సుభాష్ కు కేంద్ర మంత్రి ప్రశంసలు

- మంత్రి సామాజిక సేవా కార్యక్రమాలు పట్ల కితాబు



**అమరావతి,జూన్ 24 (వార్తాప్రభ) :** కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మధ్య ఆసక్తికర సంభాషణ జరిగింది. అమరావతిలో జరిగిన సమావేశంలో ఇందుకు వేదిక అయింది. సుభాష్ గారు ఎలా ఉన్నారు.. అంటూ ఆప్యాయంగా తొలుత క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్నారు. అనంతరం నియోజవర్గ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఆరా తీశారు. ఇటు ప్రభుత్వ పరంగానే కాకుండా వ్యక్తిగతంగా చాలా సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని విన్నాను.. చాలా ఆనందం అనిపించింది. మీ సేవా నిరతిని ఎప్పటిలాగే కొనసాగించండి. ప్రజల్లో మీ సేవా కార్యక్రమాలు చిరస్థాయిగా నిలిచిపోతాయి.. శభాష్ అంటే భుజం తట్టి ప్రశంసించారు. ఆద్యాంతం చిరునవ్వు చిందిస్తూ వీరి ఇరువురి సంభాషణ కొనసాగింది. అనంతరం శాఖపరమైన కొన్ని అంశాలకు సంబంధించి కేంద్ర మంత్రి దృష్టికి మంత్రి సుభాష్ తీసుకెళ్లారు. కేంద్రమంత్రి స్పందిస్తూ త్వరలోనే మరోసారి కలిసి అభివృద్ధిపై చర్చించుకుందాం అని అన్నారు. ఈ ఆసక్తికర సంఘటనను పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు

## జాతీయ ఆటలో రాణిస్తూ స్కూల్ ఫస్ట్ వచ్చిన శ్రీలక్ష్మికి అభినందన



**గుంటూరు,జూన్ 24 (వార్తాప్రభ) :** ఉప్పలపాడు స్కూలు జడ్పీ హైస్కూల్లో స్కూల్ ఫస్ట్ వచ్చిన జాతీయ క్రీడాకారాణి తాడిబోయిన శ్రీలక్ష్మికి అభినందన సభ జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీ స్కూల్ హెచ్.ఎం. నాగేశ్వరావు, జి కోటేశ్వరావు, పూర్ణచంద్రరావు లు స్కూల్ ఫస్ట్ వచ్చిన సందర్భంగా శ్రీ లక్ష్మి కి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా తాడిపోయిన శ్రీలక్ష్మిని సన్మానించి అభినందించారు. భవిష్యత్తులో బాగా చదువుకుని మంచి మార్కులు తెచ్చుకోవాలని అందరూ కొని యా. ఈ సందర్భంగా కీర్తిశేషులు కీర్తిశేషులు శ్రీశైలం మాస్టర్ జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని ఉప్పలపాడు జడ్పీ స్కూల్లో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తాడిబోయిన శ్రీలక్ష్మిని అభినందించటం జరిగింది. వారి తల్లిదండ్రులు తాడిపోయిన తాతారావు వారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆగ్రహం



**విస్సన్నపేట,జూన్ 24 (వార్తాప్రభ) :** ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యం పేదలకు అందుబాటులో ఉండటం లేదని ప్రేమగా మాట్లాడాల్సిన డాక్టర్లే రోగులుపై దయ చూపకపోవడం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడ్డల రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ అత్తయ్యకు వేడినీళ్లు పడి మోకాళ్ళ పై భాగం కాలిపోవడంతో అత్యవసర పరిస్థితులలో వైద్యం కోసం వెళితే రోగులపై వైద్యులు చూపుతున్న పనితీరు బయటపడింది అన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉన్న నేను పరిస్థితులను చూసి షాక్ నకు గురయ్యానని సామాన్య ప్రజానీకానికి వైద్యం అందే పరిస్థితి అసలు ఉన్నదా అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్లంటే అంటే భూమిపై ప్రాణాలు పోసే దేవుళ్ళని వాళ్ళు చెప్పే మాటలతోనే రోగి ధైర్యంగా ఉండటం జరుగుతోందని విసుకు చెందే వారు వైద్యం చేయలేరు అన్నారు.

## సచివాలయ ఉద్యోగులకు స్థానిక మండలంలో అవకాశం కల్పించాలి



**హనుమాన్ జంక్షన్,జూన్ 24 (వార్తాప్రభ) :** సచివాలయ ఉద్యోగులు ట్రాన్స్ఫర్స్ విషయంలో స్థానిక మండలాల్లో ఒక సచివాలయం నుంచి వేరే సచివాలయంకు ట్రాన్స్ఫర్స్ బదిలీలు చేసేది లేద GO .NO.5 లో ఉన్న విషయాన్ని సవరించి స్థానిక మండలాల్లో ట్రాన్స్ఫర్స్ కు అవకాశం కల్పించాలని బాపులపాడు మండలంలోని సచివాలయ ఉద్యోగులు మంగళవారం ఎం డి ఓ , కు తాసిల్దార్ కు వినతి పత్రాలు అందజేశారు.అలాగే రేషనలైజేషన్ లో మిగులు ఉద్యోగులను ఏం చేస్తారు అనే విషయమై స్పష్టత లేకుండా రేషనలైజేషన్ ను చెయ్యడం సరి కాదని, 5 సంవత్సరాలుగా ఉద్యోగులకు రావలసిన నోషనల్ ఇంక్రిమెంట్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.అలాగే ప్రమోషన్లు తక్షణమే కల్పించాలని, వేళాపాళా లేని పనివేళలతో సర్వేలతో ఉద్యోగులను మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారని వినతి పత్రం లో పేర్కొన్నారు. పై విషయాలన్నీ మండల పరిషత్ అధికారి ద్వారా జిల్లా కలెక్టర్ కు తెలియ చెయ్యాలని బాపులపాడు మండల సచివాలయ ఉద్యోగులు అధికారులకు ఇచ్చిన వినతిపత్రం లో పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసిన కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్



**మల్కాజిగిరి : జూన్ 24 (వార్తాప్రభ)**మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఆధ్వర్యంలో కలిసి గౌతమ్ నగర్ డివిజన్లోని జయ గిరి లక్ష్మి నరసింహ నగర్ మరియు న్యూ వెంకటేశ్వర్ నగర్, హిల్ టాప్ బస్తి వాసులకు దేవాదాయశాఖ భూములకు సంబంధించిన విషయంలో గత కొన్ని సంవత్సరాలుగా నివసిస్తున్న వారికి బస్తివాసుల ఇళ్లకు తాళాలు వేసి నోటీసులు అందజేయగా అప్పుడు ఎమ్మెల్యే గారు పరిశీలించి తన సొంత ఖర్చులతో లాయర్ల ద్వారా పర్మినెంట్ స్టే ఆర్డర్ తెప్పించి శాశ్వత పరిష్కారం అందజేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, నాయకులు జేపీసీ వెంకన్న బైరు అనిల్ సిద్ధిరాములు,కృష్ణ గౌడ్, కాటంరాజు, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## రాయచూర్ ను కేంద్రంగా చేసుకొని కొత్తగా డివిజన్ ఏర్పాటు చేయాలి


### రైల్వే వినియోగదారుల సంప్రదింపుల సలహా సమితి సభ్యుడు నూర్ అహ్మద్ అలీ




**మల్కాజిగిరి :జూన్ 24 (వార్తాప్రభ)** రానున్న రోజుల్లో సౌత్ సెంట్రల్ రైల్వేకి గడ్డు కాలమే. ఆరు డివిజన్ లు ఉన్న జోన్ అతి ముఖ్యమైన రాబడి వచ్చే గుంతకల్, విజయవాడ డివిజన్ లనుకోల్పోవడమే కాక, గుంటూరు ను కూడ కోల్పోయి కేవలం మూడు డివిజన్ లేక్‌పరిమితం కానుంది. పైగా గుంతకల్ డీజిల్ షెడ్, తిరుపతి వ్యాగన్ వర్క్ షాప్,విజయవాడ ఎలక్ట్రిక్ లోకో షెడ్ సౌత్ కోస్ట్ రైల్వే జోన్ లో విలీనం కానున్నాయి. సౌత్ సెంట్రల్ రైల్వే పరిధి సగానికి తగ్గనుంది. ఈ వ్యవస్థ పూర్తి కాక ముందే కొన్ని మార్పులు, చేర్పులు చేసి సౌత్ సెంట్రల్ రైల్వే ను ఈ విధంగా ముందుకు నడపాలి.వికారాబాద్ - గుంతకల్, గుంతకల్ - అనంతపూర్, వికారాబాద్- పార్ల / పూర్ణదాదాపు 700 రూట్ కిలోమీటర్ లతో రాయచూరు ను కేంద్రం చేసుకొని కొత్తగాడివిజన్ ఏర్పాటు చేయాలి. సికింద్రాబాద్ డివిజన్ పై వత్తిడి తగ్గించవచ్చు. ఆంధ్ర. కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దులతో ఏర్పాటు చేసి డివిజన్ కు మంచి ప్రాముఖ్యత ఉంటుంది.రాయచూరు కొత్త డివిజన్ ఏర్పాటుకు ప్రస్తుతం రైల్వే సహాయ మంత్రి సోమన్న పగ్గాలు చేపట్టాలి. డివిజన్ కార్యాలయాలు, నివాస గృహాల కోసం మంత్రాలయం మధ్యలో అనువైన స్థలం కేటాయించాలి. కర్ణాటక ప్రాంతం లో ఒక డివిజన్ రావడం వల్ల రాయచూర్ చుట్టూ ప్రక్కల చిన్న పట్టణాలు నగరాలుగా అభివృద్ధి చెందడమే కాక వలసలను అరికట్ట వచ్చు. తుంగభద్ర నది దగ్గరగాఉన్నందున డివిజన్ ఏర్పాటుకు ఎటువంటి ఆటంకాలు వుండవు కేవలంమంత్రి తమ కాబినెట్ లో ఒప్పించాలి సౌత్ సెంట్రల్ రైల్వే అధికారుల అభిప్రాయం ప్రకారం డివిజన్ ఎల్లలు నిర్ణయించాలి. ఈ నిర్ణయం తర్వాత ఈస్ట్ కోస్ట్ జోన్ పూర్తి స్థాయి లో ఏర్పాటు చేయాలి.రైల్వే సహాయ మంత్రి సోమన్న, కర్నాటక, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్ర కేంద్ర మంత్రులు, ఎంపీలు.యంఎల్ ఏ లు డివిజన్ ఏర్పాటుకు కృషి చేయాలనీ సౌత్ సెంట్రల్ రైల్వే జోనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల సలహా సమితిసభ్యుడు. ట్రైన్ ట్రావెలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నూర్ అహ్మద్ అలీవిజ్ఞప్తి చేసారు.

## ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కరించండి

### కార్పొరేటర్ల,అధికారుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే గాంధీ ఆదేశం



**శేరిలింగంపల్లి,జూన్ 24 (వార్తాప్రభ)**:శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శేరిలింగంపల్లి సర్కిల్ డీసీ ప్రశాంతి,చందానగర్ సర్కిల్ డీసీ మోహన్ రెడ్డి,కూకట్ పల్లి సర్కిల్ డీసీ గంగాధర్,కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై ఉప కమిషనర్ల తో చర్చించడం జరిగింది,ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విధంగా పని చేయాలని,ప్రజలకు ఎల్లవేళలో అందుబాటులో ఉండలని,ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలనిపెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని,అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని,అభివృద్ధి పనులకు నిధులు మంజూరు అయ్యేలా చూడలని,పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని,వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని,వర్షాకాలంలో గల ఎదురయ్యే సమస్యల పట్ల పూర్తి స్థాయిలో సన్నద్ధం అయ్యేలా అధికారులకు అదేశాలు ఇవ్వాలని,మాన్ సున్ సిబ్బందిని అప్రమత్తంగా ఉండేలా చూడలని, అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని,రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని పీఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా చెరువుల సుందరికరణ,పార్క్ లు అభివృద్ధి చేపట్టాలని,రోడ్ల మరమ్మతులు చేపట్టాలని,పారిశుద్ధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని,అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజి పడకూడదు అని,సంబంధిత అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని,ప్రతి కాలనీ ని ఆదర్శవంత కాలనీలు గా తీర్చిదిద్దాలని పీఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.

## అమ్మ ప్రేమ అనంతం చెట్ల సేవ విశ్వాంతం!!

- అమ్మ పేరు మీద ఒక మొక్కను నాటుదాం
- పర్యావరణాన్ని సంరక్షిద్దాం.. హరిత భారత్ నిర్మిద్దాం
- “ఏక్ పేడ్ మాకే నామ్” కార్యక్రమానికి విశిష్ట స్పందన
- బిజెపి నాయకురాలు సోమారపు లావణ్య







**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 24 (వార్తాప్రభ ప్రతినిధి)**అమ్మ ప్రేమ అనంతం చెట్ల సేవ విశ్వాంతం అని బిజెపి నాయకు రాలు సోమారపు లావణ్య చెట్ల యొక్క ప్రాముఖ్యతను కొనియాడారు. ఈ మేరకు మంగళవారం గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏక్ పేడ్ మాకే నామ్” కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజాతో కలిసి మొక్కలు నాటారు మహిళా నాయకురాలు లావణ్య. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ..... అమ్మ పేరు మీద ఒక మొక్కను నాటుదాం అని తెలిపారు. పర్యావరణాన్ని సంరక్షిద్దాం.. హరిత భారత్ నిర్మిద్దాం అని పిలుపునిచ్చారు. భావితరాల కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించి స్వచ్ఛమైన వాతావరణం కల్పించడం కోసం విశిష్ట కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ముందుగా కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు స్వచ్ఛభారత్ నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలోని పిచ్చి మొక్కలను, గడ్డిని తొలగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు సాంబశివరావు, కిరణ్మయి, బిజెపి నాయకులు డాక్టర్ లక్ష్మీ వాణీ, కాసిపేట శివాజీ, లక్ష్మీనారాయణ, కొమ్మల స్వామి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సైడ్ వాల్స్, నాలా విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి,జూన్ 24 (వార్తాప్రభ)**:శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని తార నగర్ కాలనీ లో గల సాయి బాబా దేవాలయం వద్ద రూ. 28 కోట్ల 45 లక్షల రూపాయలతో నల్లగండ్ల చెరువు అలుగు నుండి బి.హెచ్.ఈ.ఎల్ చౌరస్తా గ్యాస్ గోడౌన్ నాల వరకు నాల విస్తరణ పనులలో భాగంగా నిర్మిస్తున్న ఆర్.సి.సి బాక్స్ డ్రైన్ నిర్మాణం పనులను,ఆర్.సి.సి బెడ్,సైడ్ వాల్స్ నిర్మాణం మరియు నాల విస్తరణ నిర్మాణం పనులను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,ఎస్.ఎన్.డి.పి విభాగం అధికారులతో కలిసి పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా పీఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఎస్.ఎన్.డి.పి ఫేస్ 2 లో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రూ. 79 కోట్ల 58 లక్షల రూపాయలతో అంచనా వ్యయం తో నాలల విస్తరణ పనులు చేపట్టడం తో ఎన్నో ఏండ్ల వరద ముంపు సమస్య కు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నామని,దానిలో భాగంగా తారనగర్ కాలనీ లో గల సాయి బాబా దేవాలయం వద్ద రూ. 28 కోట్ల 45 లక్షల రూపాయలతో నల్లగండ్ల చెరువు అలుగు నుండి బి.హెచ్.ఈ.ఎల్ చౌరస్తా గ్యాస్ గోడౌన్ నాల వరకు నాల విస్తరణ పనులు మరియు ఆర్.సి.సి బాక్స్ డ్రైన్ నిర్మాణం పనులు,ఆర్.సి.సి బెడ్,సైడ్ వాల్స్ నిర్మాణం మరియు నాల విస్తరణ నిర్మాణం చేపట్టడం జరుగుతుంది,నాలా విస్తరణ పనులకు అందరూ సహకరించాలని,ఒకప్పుడు వరదలు వస్తే కంటి మీద కునుకు లేకుండా ప్రజలు తీవ్ర ఆందోళన తో ఇబ్బందులకు గురయ్యేవారు అని,కానీ నేడు సమస్య లేకుండా మళ్ళీ పునరావృతం కాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగినది అని,శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని,నాలల విస్తరణ పనులతో లోతట్టు,ముంపు ప్రాంతాలకు ఉపశమనం లభించింది అని ప్రజా అవసరాల దృష్ట్యా ప్రథమ ప్రాధాన్యత లో విస్తరణ పనులు చేపట్టాలని,నాలల విస్తరణ పనులలో వేగం పెంచాలని,యుద్ధప్రాతిపదికన పనులుప్రారంభించాలని,అధికారులకు పీఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.నాలల విస్తరణ పై ఏవైనా ఇబ్బందులు ఎదురైతే తప్పకుండా పరిష్కరిస్తామని, తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయి అని ఏ చిన్న సమస్య ఎదురైన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని పీఏసి చైర్మన్ గాంధీ అధికారులకు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎన్.డి.పి అధికారులు డిఈ ధీరజ్,ఏఈ నిఖిల్ యుగేందర్,పవన్ మరియు నాయకులు,కార్యకర్తలు తదితర స్థానిక కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అందరూ పరిశుభ్రతను పాటించండి

- కార్పొరేటర్ మేకల సునీత రామ్ యాదవ్
- గౌతమ్ నగర్ లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ అవగాహన




**మల్కాజిగిరి జూన్ 24 (వార్తాప్రభ)**: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో ఉండాలని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రామ్ యాదవ్ అన్నారు. వర్షాకాలం ముందస్తు చర్యల్లో భాగంగా మల్కాజ్గిరి శానిటేషన్ ఆధ్వర్యంలో గౌతమ్ నగర్ లో మల్లికార్జున నగర్ నుండి ఈస్ట్ ఐఎన్ నగర్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షాకాలంలో సంభవించే వ్యాధులను తరిమికొట్టడానికి ప్రతి ఒక్కరూ శుభ్రత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. ఇంటి ముందుకు వచ్చే చెత్త రిక్షాలలో చెత్త వ్యర్థాలను వేయాలని రోడ్లపై మరియు ఉపరణాలలో పెద్దలను వేయవద్దని అవగాహన కల్పించారు. బహిరంగ ప్రదేశాలలో చెత్తవేధాలు వేస్తే జరిమానా తప్పదని శానిటేషన్ సూపర్వైజర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, స్థానిక నాయకులు మహిళా సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు మానసిక వికాసంతో పాటు శారీరక వికాసం చాలా అవసరం

### కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్







**శేరిలింగంపల్లి,జూన్ 24 (వార్తాప్రభ)**:విద్యార్థులకు మానసిక వికాసంతో పాటు శారీరక వికాసం కూడా చాలా అవసరమని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తన సొంత ఖర్చులతో రూ. 1 లక్ష రూపాయల విలువగల క్రీడా సామాగ్రిని విద్యార్థులకు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ విద్యార్థులకు మానసిక వికాసంతో పాటు శారీరక వికాసం కూడా చాలా అవసరమని విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఉద్దేశంతో విద్యార్థులకు క్రీడా సామాగ్రిని పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఒక్కప్పుడు తాను కూడా ఇదే పాఠశాలలో చదువుకుని ఉన్నతమైన స్థాయికి ఎదిగానని,ప్రతిఒక్క విద్యార్థి క్రమశిక్షణగా చదువుకుని ఉన్నతమైన స్థానాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటయ్య,ఇంచార్జి హెచ్ఎం బల్వంత్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్,గోపాల్ యాదవ్,వెంకటేష్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పీ డి కేశవ రెడ్డి,లక్ష్మి,ఉదయ్ కుమారి,దుర్గ భవాని,సూర్యప్రభ,వీరేశం,ధనలక్ష్మి,పద్మావతి ,కరుణ,సిద్ధిరామేశ్వర్, నర్సింలు ,పద్మజ,పద్మ కుమార్,విజయ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ పెంచిన స్టూడెంట్ పాస్ ధరలు తక్షణమే తగ్గించాలి

### కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్

**కోరుట్ల, జూన్ 24 (వార్తాప్రభ)** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పెంచిన స్టూడెంట్ పాస్ ధరలు తక్షణమే తగ్గించి, విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కొరారు. ఈ మేరకు మంగళవారంపట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ,టిజీ ఆర్టీసీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యార్థులు స్కూల్, కాలేజ్ కి సమయానికి వెళ్లేలా అధికారులు వారికీ బస్ సౌకర్యం కల్పించాలని, పక్క ప్రణాళికతో ఉండి విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా చూడాలని కోరారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## “సింగరేణి సంజీవని” ఏర్పాటుపై హర్షం!!

- టీబీజీకేఎస్ పోరాటం కార్మికుల కోసమే
- సింగరేణి యాజమాన్యం కార్మికుల శ్రేయస్సుకై నిలవాలి
- 1వ గని టీబీజీకేఎస్ పిట్ సెక్రటరీ వాసర్ల జోసెఫ్




**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 24 (వార్తాప్రభ ప్రతినిధి)**“సింగరేణి సంజీవని” ఏర్పాటుపై 1వ గని టీబీజీకేఎస్ పిట్ సెక్రటరీ వాసర్ల జోసెఫ్ హర్షం వ్యక్తం చేశారు. సింగరేణి కార్మికుల శ్రేయస్సు కోసం గని వద్ద 24 గంటల అత్యవసర వైద్య సేవల నిమిత్తమై అంబులెన్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ చేసిన పోరాటం ఫలించినది అని అన్నారు నాయకులు జోసెఫ్. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఎల్లప్పుడూ కార్మికుల శ్రేయస్సు కోసం కృషి చేస్తుంది అని పోరాటం చేస్తుంది అని తెలిపారు. ఆలస్యంగా అయినా సింగరేణి యాజమాన్యం కార్మికుల శ్రేయస్సుకై నిలిచినది అని సంతోషం వ్యక్తం చేశారు. ఆర్జీవన్ జనరల్ మేనేజరుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## భవిష్యత్తు తరాలకు మార్గదర్శిగా దత్తన్న పుస్తకం

- బిజెపి నేత ఎం రవి కుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి,జూన్ 24 (వార్తాప్రభ)**:శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ దీప్తి శ్రీ నగర్ కాలనీలో బీజేపీ సీనియర్ నాయకులు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్ నివాసంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ “ప్రజలకథే – నా ఆత్మకథ” పుస్తకానికి సంబంధించిన ధన్యవాదాల సమావేశంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నాయకులు మరియు శేరిలింగంపల్లి మాజీ శాసన సభ్యులు భిక్షపతి యాదవ్ తో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే,ఇంఛార్జి రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వయంగా బండారు దత్తాత్రేయ స్వహస్తాలతో వారి ఆత్మకథ పుస్తకాన్ని అందుకోవడం ఆనందకరంగా ఉందని ఆయన అన్నారు. ఈ పుస్తకాన్ని అందరూ చదవాలని కోరారు. ఒక ప్రజా నాయకుడి భావజాల పునాదిని,జీవిత పోరాటాన్ని,మరియు దేశాభివృద్ధిపై ఆయన దృక్పథాన్ని సమగ్రంగా వివరిస్తున్న ఈ ఆత్మకథ భవిష్యత్ నాయకులకు మార్గదర్శినిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా, నియోజవర్గ,డివిజన్ నాయకులు, అభిమానులు మొదలగు వారు పాల్గొన్నారు.

## ఛలో ఇందూరు ను విజయం చేయాలి

### కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్

**కోరుట్ల, జూన్ 24 (వార్తాప్రభ)**::ఇందూరు జిల్లా కి పసుపు బోర్డు కేంద్రీయ కార్యాలయాన్ని ప్రకటించి ఈ నెల 29వ తేదీన కేంద్రీయ కార్యాలయం ప్రారంభోత్సవానికి కేంద్ర హోం మంత్రి వర్యులు అమిత్ షా వస్తున్నారని ప్రారంభం అనంతరం రైతు సమ్మేళనం బహిరంగ సభలో పాల్గొంటారని నియోజకవర్గ రైతులు, ప్రజలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ పిలుపు నిచ్చారు.. 40 సంవత్సరాల రైతుల చిరకాల కాంక్షనీ నెరవేర్చిన భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ,కేంద్ర హోంశాఖ మంత్రి వర్యులు అమిత్ షా,ఇందూరు పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి,జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి లకు కోరుట్ల నియోజకవర్గం రైతుల,ప్రజల పక్షాన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు ..

## మెప్మా మహిళా సంఘాలకు కోటి రూపాయల రుణం మంజూరు చేసిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ యాపల్

**మందమర్రి జూన్ 24 (వార్తాప్రభ)**: మందమరి మున్సిపాలిటీ 100 రోజుల ప్రణాళికలో భాగంగా మెప్మా స్వయం సహాయక (8)సంఘాలకు 1 కోటి రూపాయలు స్థానిక స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా యాపల్ బ్రాంచి ద్వారా రుణాలు మంజూరు చేయడం జరిగింది. ఇచ్చినటువంటి రుణాలను సద్వినియోగం చేసుకొని . ఆర్థికంగా అభివృద్ధి చెందాలని. .భవిష్యత్తులో ఇంకా ఎక్కువ ఆర్థిక సహాయం బ్యాంకు ల తరపున అందిస్తామని బ్రాంచ్ మేనేజర్ సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ ,బ్యాంకు సిబ్బంది , మెప్మా టిఎంసి ఏనుగు ,రఘురాం, మెప్మా ఆర్పీలు సంఘ సభ్యురాలు పాల్గొనడం జరిగింది



# ఎడిటోరియల్

## పవన్ ఆరాటమే కానీ !


మాట్లాడితే చాలు ఏపీలో కూటమి ప్రభుత్వం పదిహేనేళ్ల పాటు అధికారంలో ఉంటుందని జనసేన అధినేత హోదాలో పవన్ కళ్యాణ్ చెబుతూ ఉంటారు. సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో ఆయన మరోసారి ఆ మాటే వల్లించారు. అయితే ఈసారి పదిహేనుని కాస్తా ఇరవై ఏళ్లకు పెంచేశారు. అంటే 2045 వరకూ అన్న మాట. ఇది ఫక్తు రాజకీయం. ఇక్కడ రాజు ఎవరో మంత్రి ఎవరో క్షణ క్షణం మారుతూ ఉంటుంది. రాజకీయాల్లో ఎపుడూ అడ్వాంటేజెస్ అవకాశాలు ఇవే ప్రముఖ పాత్ర పోషిస్తాయి. చాన్స్ తీసుకోవాలని పై చేయి సాధించాలని ప్రతీ ఒక్కరూ ఎత్తులకు పై ఎత్తు వేస్తూంటారు. అటువంటి రాజకీయాల్లో ఎన్నికల ముందు పొత్తు పెట్టుకుని అధికారంలోకి వచ్చాక విడిపోయిన పార్టీలు ఎన్నో కనిపిస్తాయి. అంతదాకా ఎందుకు బీహార్ లో నితీష్ కుమార్ 2020 నుంచి ఈ రోజుదాకా ఎన్డీయే నుంచి ఇండియా కూటమికి అలాగే ఇండియా కూటమి నుంచి ఎన్డీయేకు ఇలా ఎన్నిసార్లు పిల్లి మొగ్గలు వేశారో అంతా చూశారు. దేశ రాజకీయాల్లో ఇలాంటివి మామూలుగానే జరుగుతుంటాయి. అంతిమ లక్ష్యం అధికారం అయినపుడు రాజకీయం అనే తులాభారంలో త్రాస్ కూడా అటే మొగ్గుతుంది. అందువల్ల ఈ రోజు ఎలా గడచింది అన్నదే అంతా చూసుకుంటారు. ఇక ఏపీలో మూడు పార్టీల కూటమి పాలనకు ఏడాది కాలం గడచింది. వివాదాలకు చోటు లేకుండా ఈ ఏడాది గడిపినందుకు కూటమి పార్టీలను అభినందించాలి. అయితే అది పై స్థాయిలోనే సుమా అన్న మాట కూడా ఉంది. కాస్తా దిగువకు వస్తే గ్రౌండ్ లెవెల్ లో కూటమి పార్టీల మధ్య సిగపట్లు కొనసాగుతూనే ఉన్నాయి అని ప్రచారంలో ఉంది. ఇక పెద్దన్నగా టీడీపీ ఉన్నా అన్ని పదవులూ తమకే దక్కలేదన్న అసంతృప్తి కూడా పసుపు పార్టీలో ఉంది. జనసేన కోటాలో ఒక సామాజిక వర్గాన్ని సంతృప్తి పరుస్తూ టీడీపీలో ఉన్న బలమైన సామాజిక వర్గాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు అన్న ఆవేదన తమ్ముళ్ళల్లో ఉంది. బీజేపీలో అయితే తమకు నామినేటెడ్ పదవులు పెద్దగా దక్కడం లేదు అన్న నిరాశ ఉంది. జనసేన విషయమే తీసుకుంటే వారికి పవన్ చెప్పిందే వేదం అని ఎంత అనుకున్నా తన నాయకుడు ఎప్పటికీ ఉప దళపతిగానే ఉండిపోతారు అంటే మాత్రం వారు మాత్రం ఎంతకాలం అలా కూటమిని మోస్తారు అన్నది కూడా చర్చనీయాంశంగా ఉంది. ఇంకో వైపు చూస్తే బీజేపీ ఏపీలో విస్తరించాలనుకుంటోందని ప్రచారం సాగుతోంది. చంద్రబాబు జమానా నడించేంతవరకూ ఆగి ఆ తరువాత తన వ్యూహాలను అమలు చేస్తుందని కూడా ప్రచారంలో ఉన్న విషయం. ఇక ఏపీలో ఒక బలమైన సామాజిక వర్గం పవన్ ని సీఎం గా చూడాలని అనుకుంటోంది. అలాగే అభిమానులు కూడా వచ్చే ఎన్నికల దాకానే కూటమిలో ఉప పాత్రకు జనసేనను అంగీకరిస్తారు అని అంటున్నారు. ఇవన్నీ పక్కన పెడితే రెండు దశాబ్దాల పాటు కూటమి పార్టీల బంధం కొనసాగాలని ఒక్క జనసేన తప్ప టీడీపీ నుంచి కానీ బీజేపీ నుంచి కానీ ఈ తరహా ప్రకటనలు అయితే రావడం లేదు. మరి పవన్ ఆరాటమే కానీ వాస్తవాలు వేరేగా ఉంటాయన్నది కూడా విశ్లేషణలు ఉన్నాయి. ఏది ఏమైనా ఒకే పార్టీని కానీ కూటమిని కానీ ఇన్ని దశాబ్దాలు అధికారంలో ఉంచిన చరిత్ర గత నలభై ఏళ్ళలో ఏపీ ప్రజలు తీర్పు ఇచ్చిన దాఖలాలు కూడా లేవు. ఇక అభివృద్ధి కోసం ఒకే పార్టీ ఉండాలని అందరూ అంటారు. కానీ అభివృద్ధి నిరంతర ప్రవాహం లాంటిది. అందువల్ల రాజకీయాల్లో అంతిమ నిర్ణేతలు అసలు తీర్పరులు ప్రజలే. మొత్తానికి కూటమికి కట్టుబడిపోతాను అన్న పవన్ నిబద్ధతను నిజాయతీని ఎవరూ ప్రశ్నించలేరు కానీ రాజకీయంగా చూస్తే సాధ్యాసాధ్యాల మీదనే అంతా ఆలోచిస్తున్నారు.

## శీతల పానీయాలలో మత్తు పదార్ధాలు




**మచిలీపట్నం జూన్ 24 (వార్తాప్రభ)**శీతల పానీయాలు, పళ్ళ రసాలలో కూడా మత్తు పదార్ధాలు ఉంటాయని, వాటి విషయాల్లో యువత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కేంద్ర ఆసుపత్రి మానసిక వైద్య నిపుణులు డా. ఎంవిడి సుబ్రహ్మణ్యం హితవు పలికారు. కృష్ణా విశ్వవిద్యాలయం ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం మత్తు పదార్ధాలు, మహిళల అక్రమ రవాణా నిరోధం పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ప్రధానోపాన్యాసం చేశారు. యువతులు నూతన పరిచయాలకు దూరంగా ఉండాలని సూచించారు. కృష్ణా విశ్వవిద్యాలయ రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు మాట్లాడుతూ టివి సీరియల్స్, సెల్ ఫోన్ వినియోగం కు దూరంగా ఉంటేనే భవిష్యత్ ఉజ్వలంగా వుంటుందని అని చెప్పారు. ఎన్ ఎస్ ఎస్ విభాగం సమన్వయకర్త డాక్టర్ ఎం శ్రావణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డా. స్వరూపా, డా. శాంతికృపా, డా.శేషారెడ్డి, పిడి గోపి విద్యార్ధులు పాల్గొన్నారు.

## వాస్తవాల వెలుగులు





ముఖంలో తేజస్సు
మితిలేని మేధస్సు
కల్గియుంటే గనుక
బ్రతుకులో ఉషస్సు
పెద్దల ఆశీస్సులు
అభివృద్ధికి బాటలు
మనిషి జీవితాన
అవే ఒయాసిస్సులు
గురుదేవుల మాటలు
విరజిమ్మును కాంతులు
వాటిని గైకొంటే
వర్ధిల్లును బ్రతుకులు
కన్నవారి ప్రేమలు
వాస్తవాల ప్రమిదలు
గుర్తిస్తే మాత్రము
పెరుగునోయ్! గౌరవము


**గద్వాల సోమన్న,**
9966414580

# సి పి సారూ మీ ఐడియా యువత జీవితాలకు తిరుగులేని భరోసా ఇస్తోంది నిజం నిజం

**● 39 సెకండ్స్ వీడియో నిండు నూరేళ్ల జీవితానికి ఆక్సిజన్ అందిస్తోంది.. ఖాయం ● యువతను అదిరించడం బెదిరించడం రూటు మారి.... అలరించే బాటలో సిటీ పోలీసులు ● హెల్మెట్ వాడాలనే సందేశానికి పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ని వదలడం భళా.......భళా**

(యేమినేని వెంకట రమణ)






**విజయవాడ పశ్చిమ జూన్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పోలీసులు ఇప్పటికే వాహనాలు చోదకులు హెల్మెట్ వాడకంపై తీసుకొచ్చిన మార్పు ఎందరో జీవితాలకు భరోసా ఇచ్చారు. నేడు బాహుబలి ప్రభాస్ తో హెల్మెట్ వాడండనే సందేశం పంపించడం సి పి ఐడియా భళా అంటూ యువత కేరింతలు కొడుతున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వడిసి పట్టుకొంటున్న పోలీసులు సి సి కెమెరాలు విరివిగా సందు గొందుల్లో బిగిస్తూ దొంగలు, గంజాయి బ్యాచ్,ఆకతాయిల ఆగడాలకు 80 శాతం అడ్డుకట్ట వేశారు. అలాగే సుమారు రెండు దశాబ్దాల క్రితం కిందిస్థాయి సిబ్బందితో మాత్రమే డ్యూటీ చేయిస్తూ అధికారులు తమ తమ వాహనాల్లో చక్కర్లు కొట్టేవారు. ముఖ్యంగా ట్రాఫిక్ విభాగంలో డి సి పి, ఏ డి సీ పి, ఏ సీ పీ, సి ఐ లు ఎస్ ఐ లు టోటల్ గా పోలీసు యంత్రాంగం మొత్తం నేడు రోడ్డుపై నిలువు గాళ్లపై విధులు నిర్వహిస్తున్నారు. శాంతి భద్రతల విభాగం పోలీసులు కూడా ఒళ్ళు దాసుకోవడంలేదు. అందరి సమిష్టి కృషి వల్ల నేడు ప్రతి ద్విచక్ర వాహనాల చోదకులు తప్పనిసరి గా హెల్మెట్ వాడుతున్నారు. 80 శాతం నుండి పూర్తిగా ఆ 20 శాతం కూడా పూర్తి చేయడానికి కేవలం 39 సెకండ్స్ నిడివి గల వీడియో అదీనూ. తెలుగు రాష్ట్రాల సినీ చరిత్రలో భళి భళిరా భళి.... సాహోరె బాహుబలి లాంటి లాంటి ప్రభాస్ ని సలహా ప్రచార ఆయుధాన్ని వదిలిన పోలీసుల ఐడియా హర్షణీయమే... అతివేగంగా వెళ్లినా... జగ్ జాగ్ డ్రైవింగ్ చేసినా... జరిగే ప్రాణనష్టాన్ని ప్రభాస్ వివరించడం..... పోలీసులు కమిషనర్ కూడా ప్రజల హితవు కోరి తన సందేశం ఇవ్వడం ఈ ఆధునిక సాంకేతిక ఒరవడితో యువతని అప్రమత్తంగా ఉండాలని చెప్పడం..పోలీసుల విధులు చరిత్రలోనే ఇది నూతన వరవడే. 39 సెకెండ్స్ నిడివి గల ఈ వీడియో అందరికీ నిండు నూరేళ్ళ ఆక్సిజన్ అందించాలని.వారి లక్ష్యం నూరు శాతం నెరవేరాలని ప్రజా హితం మనమూ కోరదాం....

# సి వి అర్ ఫ్లై ఓవర్. వంతెనపై ఆదమార్చారా ఇక అంతే సంగతులు

**● చనుమోలు ఫ్లైవోవర్పై గోతులతో ప్రయాణీకులకు గాయాలు ● మామూళ్ళే మొదలైన రోడ్డు ప్రమాదాలు**







**విజయవాడ పశ్చిమ, జూన్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పాలఫ్యాక్టరీ వద్దవు న్న చనుమోలు వెంకట్రావుఫ్లైవోవర్పై గోతులు విషయంలో ఆదమర్చారో ...అంటే సంగతులు అన్నట్లుగా అధ్వాన్నంగా తయారై భయ పెడుతోంది. గోతులు పడడంతోవాటిలో పడి ప్రయాణీకులు గాయాలపాలవుతున్నారు. ఈ ఫ్లైవోవర్పై గోతులు పడి నెలలు గడుస్తున్నాసంబంధిత రోడ్డు బాగోగులు చూసేఆర్ అండ్ బి అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని ప్రయాణీకులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఫ్లైవోవర్పై రోడ్డు కొన్నిచోట్ల దెబ్బతినిఇనుపచువ్వలు బైటకి పొడుచుకువచ్చాయి. రాత్రిపూట ఈ గోతులతో ప్రయాణం నరక ప్రాయమే అవుతుంది. నిత్యం ఎవరో ఒకరుప్రయాణీకులను గా యాలపాలు చేస్తున్నాయి. తాజాగా ఆదివారం రాత్రివైఎస్ఆర్ కాలనీకి చెందిన తల్లీకొడుకులు డి. కుమారి, డి. జగదీష్ బైకైపైవెళ్తూ ఫ్లైవోవర్పై వున్న గోతిలో పడి కాళ్లకు, చేతులకు దెబ్బలు తగిలిగాయాల పాల య్యారు. వీరు ఆస్పత్రికి వెళ్లి ఎక్స్ రే తీయించుకోవడంజరిగింది. ఈ ప్రమాదంలో జగదీష్ సెల్ఫోన్ కూడా పగిలిపోయింది.ఇదేరీతిలో సింగ్ నగర్ ప్రాంతానికి చెందిన దంపతులు బైక్పై వెళ్తూ ఈ గోతిలోపడి గాయాలపాలయ్యారు. నిత్యం ప్రయాణీకులను ప్రమాదాలపాలు చేస్తున్న చనుమోలు ఫ్లైవోవర్పై వున్న గోతులను వెంటనే సిమెంట్ తో పూడ్చాలని స్థానిక సోషల్ వర్కర్ డి.రాము ఆర్అండ్ బి అధికారులకు ఒక ప్రకటనలో విజ్ఞప్తిచేసారు.

# ముస్లింల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

***టిడిపి పోలీట్ బ్యూరో సభ్యులు మరియు పార్టీ పొలిటికల్ సెక్రెటరీ దశరథ జనార్ధన్***



**ఇబ్రహీంపట్నం, జూన్ 24(వార్తా ప్రభ ప్రతినిధి):**రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పటికీ ముస్లింల పక్షపాతి అని.. త్వరలో ముఖ్యమంత్రితో ముస్లిం సంఘాల సమావేశానికి అవకాశం కల్పిస్తానని హామీ ఇచ్చారు తెలుగుదేశం పార్టీ పోలీట్ బ్యూరో సభ్యులు మరియు ఆ పార్టీ పొలిటికల్ సెక్రటరీ తొండేపు దశరథ జనార్ధన్. మంగళవారం నాడు రాష్ట్ర అహలే సున్నతుల్ జమాత్ కో–కన్వీనర్ అల్తాఫ్ బాబా ఆధ్వర్యంలో దశరథ జనార్ధన్ ను అహలే సున్నతుల్ జమాత్ పెద్దలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముస్లింలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి అండగా నిలిచారని, ఎప్పటికీ ముస్లింల సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, గత ఎన్నికలలో బిజెపితో జత కట్టినప్పటికీ నారా చంద్రబాబు నాయుడు మీద నమ్మకంతో ముస్లింలు ఆయనకు అండగా నిలిచారని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని రంగాల్లో అభివృద్ధి సంక్షేమంలో దూసుకెళుతుందని.. త్వరలో ముఖ్యమంత్రిని కలిసి, సమస్యలు వివరించి, కృతజ్ఞతలు తెలిపే విధంగా అవకాశం కల్పించాలని దశరథ జనార్ధన్ ను కోరినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సారథ్యంలో రాష్ట్రం సభిక్షంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.దశరథ జనార్ధన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పటికీ ముస్లింల పక్షపాతి అని, ముస్లింల సంక్షేమం కోసం, వారి అభ్యున్నతికి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. ముస్లింల సమస్యలు తెలిపేందుకు త్వరలో ముఖ్యమంత్రితో సమావేశం అవకాశం కల్పిస్తానని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముస్లిం నాయకులు ఫారుక్ షబ్లీ,అహలే సున్నతుల్ జమాత్ పెద్దలు అప్సరజమా, ఫహీంఅక్తర్, ఇంతిఖాబ్, ఇతరులు పాల్గొన్నారు.

# ఫణి కిరణ్ అంతిమయాత్ర లో పాల్గొన్న జర్నలిస్టు సోదరులు.

**అశ్రునయనాల మధ్య శ్రద్ధాంజలి.**




**మచిలీపట్నం జూన్ 24 (వార్తాప్రభ)**మచిలీపట్నం రిపోర్టర్ ఫణి కిరణ్ (40) కాకినాడలో మృతి చెందాడు. ఆయన అంత్యక్రియలను కుటుంబ సభ్యులు, బంధువుల అశ్రు నయనాల మధ్య స్వగృహం ఇంగ్లీష్ పాలెం నందు మంగళవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం జరిగిన అంతిమయాత్ర లో విలేకరుల సోదరులు, స్నేహితులు, బంధువులు, అభిమానులు పాల్గొన్నారు. అంతిమయాత్ర లో జర్నలిస్టు సోదరులు విచారకరమైన మనస్సు తో ఘన నివాళులర్పించారు. చివరి చూపుకు వచ్చిన చాలామంది ఆయన గొప్పతనాన్ని కొనియాడారు. పేద కుటుంబంలో జన్మించి ఉన్నతమైన చదువులు చదివి ఫోటోగ్రాఫర్ గా వృత్తి ఎంచుకున్నాడు. పెళ్లి వయసు వచ్చాక ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరి పండింటి కాపురానికి గుర్తుగా ఒక కుమారుడు, ఒక కుమార్తె సంతానం కలిగింది. సమాజం పై ఉన్న ప్రేమతో ప్రజల కష్టాలను ప్రభుత్వానికి చేరవేసే జర్నలిస్టు వృత్తిని ఎంచుకొని జర్నలిస్టుగా కొనసాగారు. రెండు సంవత్సరాల క్రితం శారీరక రుగ్మతలతో బ్లడ్ ప్రెషర్ ఎక్కువ అవ్వడంతో బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి రెండు రోజులు కోమోలో ఉండి, భార్య పిల్లల ప్రార్థనల వలన మృత్యువు నుంచి తప్పించుకున్నాడు. ఇటీవల ఒక మాసం క్రితం ఒక ప్రైవేట్ కంపెనీలో సేల్స్ మేనేజర్ గా ఉద్యోగం రావడంతో కాకినాడ కు వెళ్లాడు. ఆదివారం రాత్రి సమయంలో మరలా బ్రెయిన్ స్ట్రోక్ రావటంతో ( మృత్యువుతో ఓటమి చెందాడు) ఒక్కసారిగా కుప్పకూలి బాత్రూం లోనే తుది శ్వాస విడిచాడు. ఫణి కిరణ్ మృతి చెందిన విషయాన్ని స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. దీనితో జర్నలిస్ట్ సోదరులు ఆయన మృతదేహాన్ని మచిలీపట్నం తీసుకువచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. చిన్న వయస్సులోనే జర్నలిజం లోకి అడుగుపెట్టి వార్త ప్రచురణలో తనదైన ముద్ర వేసుకొని ఎంతోమంది మన్ననలు పొందిన ఫణి కిరణ్ భౌతికంగా దూరమైనప్పటికీ మానసికంగా ఆయన జ్ఞాపకాలు చిరకాలం జర్నలిస్టుల మధ్యలో ఉంటాయని గుర్తు చేసుకున్నారు. అందరితో ఆప్యాయంగా, స్నేహపూర్వకంగా ఉండి తమలో ఒక్కరిగా కలిసి మెలసి ఉండేవాడు. జర్నలిస్టులు తలపెట్టిన ప్రతి కార్యక్రమంలో పాల్గొనేవారు. రిపోర్టర్ ఫణి కిరణ్ అకాల మరణం జర్నలిస్టు సోదరులను ఒక్కసారిగా తీవ్ర దిగ్భ్రాంతి కు గురిచేసింది. ఫణి కిరణ్ మృతి జర్నలిస్టుల సోదరులకు తీరని లోటు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని దేవుని ప్రార్థిస్తున్నారు. కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు యువ జర్నలిస్టు మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ శ్రద్ధాంజలి ఘటించారు.

## ప్రాథమిక పాఠశాలలో విద్యా సామాగ్రి పంపిణీ





**చేజర్ల జూన్ 24 (వార్తాప్రభ)** మండల కేంద్రమైన చేజర్ల గ్రామ పంచాయతీలోని ఎస్.సి కాలనీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన విద్య సామాగ్రి నోట్ బుక్స్ పలక పెన్సిల్ రబ్బర్ సార్ప్నర్ కలర్ పెన్సిల్ జామెంట్రీ బాక్స్ 8 రకాల విద్య సామాగ్రిని విద్యార్థిని విద్యార్థులకు చేజర్ల గ్రామపంచాయతీ 9వ వార్డు సభ్యురాలు సోమవరపు సంగీత మంగళవారం పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2021 నుంచి 2025 వరకు 5 సంవత్సరాల నుంచి విద్యార్థినీ విద్యార్థులకు అవసరమైన విద్యాసామాగ్రిని అందించడం చాలా సంతోషమని ఈ సందర్భంగా ఆ మాట్లాడారు.ఈ కార్యక్రమం నందు ప్రధానోపాధ్యాయుడు రమణారెడ్డి స్కూల్ టీచర్ సుప్రియ మరియు టిడిపి పార్టీ దళిత నాయకులు సోమవరపు హజరత్తయ్య కాలనీ పెద్దలు ఆత్మకూరు సుబ్బరాయుడు కాకుమూరి జయరామయ్య నిప్పట్లపల్లి పురుషోత్తం దూడల యానాదయ్య పాల్గొన్నారు.

## పరిశోధనలతో బోధనలో నాణ్యత

**విక్రమ్ పబ్లిషర్స్ అధినేత రావికింది శ్రీనివాస్ విక్రమ్**



**విజయవాడ పశ్చిమ, జూన్ 24:(వార్తా ప్రభ ప్రతినిధి)**సాధారణ బోధనకు అదనంగా అధ్యాపకులు పరిశోధన దృక్పథాన్ని పెంచుకోవాలని, అప్పుడే బోధనలో నాణ్యత పెరుగుతుందని విక్రమ్ పబ్లిషర్స్ అధినేత రావిక్రింది శ్రీనివాస విక్రమ్ అన్నారు. కెబిఎన్ పబ్లికేషన్స్ ప్రచురించిన 'రీసెర్చ్ మెథడాలజీ అండ్ ఐపిఆర్' పుస్తకావిష్కరణ సభ మంగళవారం కెబిఎన్ కాలేజీలో జరిగింది. పుస్తకావిష్కరణ చేసిన విక్రమ్ మాట్లాడుతూ విద్యారంగంలో నూతన ఆవిష్కరణలు, సాంకేతిక విప్లవాన్ని ఉపయోగించుకుని బోధన నైపుణ్యాలు పెంచుకోవటం, పరిశోధన పత్రాలు రాయడం వంటి అంశాలను సమగ్రంగా ఈ పుస్తకంలో వివరించినట్లు చెప్పారు. మేధో సంపత్తి హక్కులు పొందే విషయంలో అధ్యాపకులు చాలా వెనుకబడి ఉన్నారని, ఈ క్రమంలో వారిలో అవగాహన పెంచేందుకు ప్రస్తుత పుస్తకం బాగా ఉపయోగిస్తుందన్నారు. పరిశోధన, మేధో సంపత్తి హక్కులు పొందడం అధ్యాపకుల నైపుణ్యాలకు గీటురాయి అన్నారు. పుస్తక రచయిత, కెబిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ పరిశోధనకు అంశాన్ని ఎంపిక చేసుకోవడం నుంచి భవిష్యత్ పరిశోధనలకు చేయాల్సిన సూచనల వరకు ప్రతి అంశాన్నీ సూక్ష్మవివరణలో సహా ఈ పుస్తకంలో రాసినట్లు చెప్పారు. సెక్రటరీ డాక్టర్ టి.శ్రీనివాసు మాట్లాడుతూ రచయితలను అభినందించి, సత్కరించారు. సహ రచయితలు డాక్టర్ ఒ.శైలజ, డాక్టర్ కె.కిరణ్ కుమార్, రీసెర్చ్ సెల్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సాయికృష్ణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సాఫ్ట్ టెన్నిస్ కొరియా కప్ లో కార్తీక్ కు కాంస్య పతకాలు

**బ్యాంక్ ఇంచెయోన్ కొరియా కప్ ఇంటర్నేషనల్ సాఫ్ట్ టెన్నిస్ టోర్నీ**




**విజయవాడ పశ్చిమ జూన్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొరియాలోని ఇంచెయోన్ లో ఈనెల 16వ తేదీ నుంచి 23వ తేదీ వరకు జరిగిన బ్యాంక్ ఇంచెయోన్ కొరియా కప్ ఇంటర్నేషనల్ సాఫ్ట్ టెన్నిస్ టోర్నమెంట్ లో విజయవాడకు చెందిన బి.ఎమ్.ఎన్.వి.కార్తీక్ కాంస్య పతకాలు కైవసం చేసుకున్నట్లు ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి.దిలీప్ కుమార్ తెలిపారు. కన్సలేషన్ మ్యాచ్ పురుషుల వ్యక్తిగత సింగిల్స్ విభాగంలో కాంస్య పతకం, మిక్సిడ్ టీమ్ విభాగంలో మరో కాంస్య పతకం కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి.దిలీప్ కుమార్, అధ్యక్షులు వి.శ్రీనుబాబు, కోశాధికారి బిల్లా నీరజ, వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు అభినందనలు తెలిపారు.

### చెంగల్ పట్టు ఎక్స్ ప్రెస్ లో దోపిడి దొంగల హల్ చల్

**అనంతపురం, జూన్ 24, :(వార్తా ప్రభ ప్రతినిధి)** అనంతపురం జిల్లా తాడిపత్రి మండలం కోమలి వద్ద రైలులో దోపిడీ జరిగింది. ముంబయి నుంచి చెన్నై వెళ్తున్న చెంగల్ పట్టు ఎక్స్ప్రెస్ లో దోపిడీ దొంగలు హల్ చల్ చేసారు. ఎస్1, ఎస్2 బోగీల్లో ప్రయాణికుల నుంచి దోచుకున్నారు. కోమలి వద్ద సిగ్నల్ వైర్లు కత్తిరించడంతో ఎక్స్ ప్రెస్ రైలు నిలిచింది. సిగ్నల్ చూపకపోవడంతో నిలిచిన రైలు బోగీల్లోకి దొంగలు చొరబడిన ప్రయాణికులను భయబ్రాంతులకు గురిచేసిరు. అందినకాడికి దోచుకున్నారు.

# ప్రజల భద్రతే లక్ష్యంగా అధనంగా పటమట పోలీసు స్టేషన్ పరిదిలోని 9 కాలనీలలో నూతన సి.సి.కెమెరాలు ఏర్పాటు.

**నూతన సి.సి.కెమెరాలను రిమోట్ ద్వారా ప్రారంభించిన ఎం.పి. కేశినేని శివనాద్ ( చిన్ని) , ఎం.ఎల్.ఏ. గద్దె రామమోహన్ , పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు లు సి.సి.కెమెరాల ఏర్పాటుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన దాతలకు ధన్యవాధాలు. ..... నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు**







**విజయవాడ పశ్చిమ జూన్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్ ఏ సి కళ్యాణ మండపం హాల్ నందు పటమట పోలీసు స్టేషన్ పరిదిలోని సి.టి.ఓ.కాలనీ, కనకదుర్గా నగర్, శ్రీ రామచంద్ర నగర్, సుబ్బారావు కాలనీ, కామినేని నగర్, నాగార్జున నగర్, భారతి నగర్, గణేష్ నగర్, కరెన్సీ నగర్ 9 మంగళవారం కాలనీలలో నూతనంగా ఏర్పాటు చేసిన సి.సి.కెమెరాలను ప్రారంబించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు , ఎన్.టి.ఆర్.జిల్లా ఎం.పి. శ్రీ కేశినేని శివనాద్ (చిన్ని) , ఎం.ఎల్.ఏ. గద్దె రామ్మోహన రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ........ కాలనీల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ఆనందంగా ఉంది, నేరాలను నియంత్రణ కు, గుర్తింపు కు సిసి కెమెరాలు అవసరం చాలా ఉంది, ఇప్పటి వరకు ఎన్.టి.ఆర్. జిల్లాలో దాతల సహకారంతో 4500 కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. 2014-2019 కాలం లో నగరంలో ఏర్పాటు చేసిన 1900 సిసికెమెరాల గత ఐదు సంవత్సరాలలో సరైన నిర్వహణ లేకపోవడంతో వాటిని పునరుద్ధరించాము. సిసి కెమెరాలు ఏర్పాటు వల్ల నేరాలు తగ్గాయి, రోడ్డు ప్రమాదాలు తగ్గాయి, ఇది గణాంకాలే చెబుతున్నాయి.. ఎవరైనా పరిశీలన చేయవచ్చు, అక్టోబర్ నెలలో అస్త్రం టూల్ ను ప్రవేశ పెట్టాం కమిషనర్ రేట్ పరిదిలో 83 జంక్షన్ లు ఉన్నాయి, రియల్ టైమ్ లో ఎన్ని వాహనాలు వెళుతున్నాయో నిర్ధారణ చేస్తుంది, ట్రాఫిక్ రద్దీ ని చాలా వరకు తగ్గించాం, ప్రతి ఫంక్షన్ సమాచారం పోలీసులు కు ఇవ్వాలి, ఎంతమంది వస్తారు, ఎన్నికార్లు వచ్చే అవకాశం ఉందో చెప్పాలి, .అప్పుడు పోలీసు పరంగా కూడా అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటారు, యేడాది క్రితం ట్రాఫిక్ కు, ఇప్పుడు ట్రాఫిక్ కు తేడా చూడండి, బైక్ దొంగతనాలు, చైన్ స్నాచింగ్ లు చాలా తగ్గాయి, సిసి కెమెరాలు ద్వారా దొంగలను పట్టుకున్నాం, టెక్నాలజీ ని సరిగా వినియోగిస్తే మంచి ఫలితాలు ఉంటాయి, దొంగతనాల సొమ్ము రికవరీ శాతం కూడా పెరిగింది. ఎమ్మెల్యే, ఎంపి లు కూడా డ్రోన్ లు విరాళంగా ఇచ్చారు, మా సిబ్బంది కి కూడా టెక్నాలజీ పై అవగాహన కల్పిస్తున్నాం, 28 పోలీస్టేషన్ కు డ్రోన్లు ఇచ్చాం,24 గంటలూ ఎగిరే డ్రోన్ లు అందుబాటులో కి తెచ్చాం, ఇది రాజధాని ఏరియా కాబట్టి నిరంతరం నిఘా పటిష్ఠం చేశాం. అందరికీ ఆదర్శంగా మన పని తీరు ఉండేలా ముందుకు వెళుతున్నాం, సిఎం గారి సూచనలు ప్రకారం మా వంతు కృషి చేస్తున్నాం. ఈవ్ టీజింగ్ నియంత్రణ కు ప్రత్యేక చర్యలు చేపట్టాం, గంజాయి రవాణా చాలా వరకు నియంత్రణ చేశాం, అయితే ఇంకా అక్కడక్కడ గంజాయి దొరుకుతుంది, దీనిని కూడా నిరోధించేలా చర్యలు చేపట్టాం,మంచి పోలీసింగ్ తో పాటు, ప్రజల్లో నమ్మకం కలిగిస్తాం, ఇటీవల డ్రగ్స్ కూడా తీసుకువచ్చి అమ్ముతున్నారు,126 మంది విద్యార్థులు ఈ డ్రగ్ తీసుకున్నట్లు గుర్తించాం, ఈ డ్రగ్ తెచ్చినా, సేవించినా పి ఐ టి ఎన్ డిపిఎస్ యాక్ట్ కింద యేడాది బయటకు రాకుండా జైలులో ఉంటారు,వచ్చే ఆరు నెలల్లో గంజాయి, డ్రగ్ రవాణా లేకుండా నిరోధిస్తాం, క్రిమినల్, బ్లేడ్, గంజాయి బ్యాచ్ పై దృష్టి పెట్టాం, కమిషనరేట్ లో 3400 మంది నేరస్థులు ఉన్నారు, వారందరి ఫింగర్ ప్రింట్ లు, ఇతర ఆధారాలు సేకరించాం, ఇక నేరం చేసిన వారు ఎక్కడకీ తప్పించుకో లేరు, డేటా బేసిస్ ను ఉపయోగించి నేరాలను అదుపు చేస్తున్నాం, రోడ్డు ప్రమాదాలు నియంత్రణ కు చర్యలు చేపట్టాం, ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీటు బెల్ట్ వాడటం అలవాటు చేసుకోండి, పోలీసులు చేపట్టిన డ్రైవ్ ల వల్లే నేడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తున్నారు,సిసి కెమెరాలు ఫుటేజీ ద్వారా క్రైం కేసుల్లో చాలా క్లూస్ దొరుకుతాయి, ఇటీవల ఫోన్లు దొంగతనాలు జరిగితే సిసి కెమెరాలు ద్వారా లభించిన చిన్న సాక్ష్యం తో నేపాల్ బోర్డర్ లో దొంగలను పట్టుకున్నాం,శాంతిభద్రతల పరిరక్షణ కు టెక్నాలజీ వినియోగించు కోవాలని సిఎం చంద్రబాబు ఆదేశాలను పాటిస్తున్నాం, ప్రజల పట్ల పూర్తి బాధ్యత తో పోలీసు శాఖ పని చేస్తుంది, ప్రజలకు ఎటువంటి కష్టం, ఇబ్బంది ఉన్నా స్పందించి ముందుకు వస్తాం, కమిషనరేట్ లో ప్రతి గ్రామం, ప్రతి వార్డుల్లో మినిమమ్ నాలుగు సిసి కెమెరాలు ఉండేలా చర్యలు చేపట్టాం, సుజనా చౌదరి ముప్పై లక్షలు సిసి కెమెరాలు కోసం ఇచ్చారు, ప్రతి గ్రామం లో సిసి కెమెరాలు ఉన్న జిల్లా గా ఎన్,టి.ఆర్.జిల్లా రికార్డు సృష్టించబోతుందిఈ సందర్భంగా ఎం.పి. శ్రీ కేశినేని శివనాద్ (చిన్ని) మాట్లాడుతూ...... ఎంపిగా ప్రమాణ స్వీకారం చేసి నేటితో యేడాది అయ్యింది, ఈరోజు తొలి సమావేశం ఒక మంచి కార్యక్రమం లో పాల్గొనడం ఆనందంగా ఉంది, పోలీసు కమీషనర్ రాజశేఖర్ బాబు విజయవాడ అభివృద్ధి లో కీలకంగా పని చేస్తున్నారు,కమాండ్ కంట్రోల్ రూమ్ ను తిరిగి అందుబాటులోకి తెచ్చారు, డ్రోన్ ల ద్వారా అసాంఘిక కార్యకలాపాలు అడ్డుకున్నారు, టెక్నలాజి ని అందిపుచ్చుకోవడంలో పోలీసు కమిషనర్ ప్రతిభ అపారం, వరదల సమయంలో, దసరా ఉత్సవాలు సమయంలో పోలీసులు పాత్ర కీలకం, టెక్నాలజీ ద్వారా ఒక చోట కూర్చునే మానటరింగ్ చేస్తున్నారు, చంద్రబాబు ఆలోచనలు కు అనుగుణంగా సిపి పని చేస్తున్నారు, మోడల్ పోలీస్టేషన్ గా సత్యనారాయణ పురం స్టేషన్ నిర్మాణం చేశారు, ఎన్.టి.ఆర్. జిల్లా మొత్తం అన్ని పోలీస్టేషన్ లు ఇలానే ఉండాలనేది నా కోరిక, హెూం మంత్రి అనిత దృష్టి కి ఈ విషయాలు తీసుకెళతా, విజయవాడ వాసుల్లో దాతృత్వం ఎక్కువ, వరదల సమయంలో వారు చేసిన సేవలు అద్భుతం, దాతల సహకారంతో ఇప్పుడు అన్ని ప్రాంతాల్లో సిసి కెమెరాలు లు ఏర్పాటు చేసుకున్నాం, పోలీసు కమిషనర్ రాజశేఖర్ బాబు గారి చొరవ, సిబ్బంది పని తీరు వల్ల జిల్లాలో నేరాలు తగ్గుముఖం పట్టాయి, ఇదే విధంగా దాతల సహకారంతో మరిన్ని ప్రాంతాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తాం, ఇటువంటి అభివృద్ధి లో పోలీసులు మమ్మలను కూడా భాగస్వామ్యం చేయడం ఆనందంగా ఉంది, పోలీసులు, ప్రజల కోసం ప్రజాప్రతినిధులు గా మా వంతు సహకారం ఎప్పుడూ అందిస్తాం అని తెలియజేశారు.ఎం.ఎల్.ఏ. గద్దె రామమోహన్ మాట్లాడుతూ.... ముందుగా ఈ కార్యక్రమంలో పాల్గోవడం చాల ఆనందంగా ఉందని, విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు ఉత్తమ పోలీసింగ్ ఇవ్వడానికి విశేషంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. శాసన వ్యవస్థ, పోలీసు వ్యవస్థ కలసి పనిచేస్తే ఏ విధంగా ఉంటుందో అని చెప్పడానికి విజయవాడ పోలీస్ కమిషనరేట్ ఒక నిదర్శనం అన్నారు. ట్రాఫిక్ విషయంలో కూడా మెరుగైన చర్యలతో ట్రాఫిక్ జామ్ కాకుండా, జంక్షన్ల క్రాసింగ్ల వద్ద ఎక్కువ సమయం పట్టకుండా చర్యలు తీసుకున్నారన్నారు. అలాగే విస్తృతంగా సీసీ కెమెరాలు ఏర్పాటు ద్వారా నేరాల నియంత్రణ సాధ్యమవుతుందన్నారు. అనంతరం సి.సి.కెమెరాలు ఏర్పాటు చేయడంలో సహకరించిన ధాతలను దుశ్శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ..... పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు , ఎన్.టి.ఆర్.జిల్లా ఎం.పి. కేశినేని శివనాద్ (చిన్ని) , ఎం.ఎల్.ఏ. గద్దె రామ్మోహన రావు, డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి, యువతకు ఉపాధి కల్పించటమే ప్రధాన లక్ష్యం : ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)

**● ఎంపీ గా ఏడాది పూర్తి చేసుకున్న ఎంపీ కేశినేని చిన్ని ● ఎన్టీఆర్ భవన్ లో ఏడాది పాలనపై ఎంపీ మీడియా సమావేశం ● ఏడాది అభివృద్ధిపై సుపరిపాలనలో తొలిఅడుగు పుస్తకావిష్కరణ ● 20 కేజీల కేక్ కట్ చేసిన నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ ● ఎంపీ కేశినేని శివనాథ్ ను సన్మానించిన టిడిపి నాయకులు, కార్యకర్తలు**





**విజయవాడ పశ్చిమ జూన్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఏళ్లుగా పరిష్కారం కానీ రైల్వే పనులు పరిష్కరించటంతో పాటు ఎంపీగా ఏడాది పాలనలో ఎనిమిది ఆర్.వో.బిలు పట్టాలు ఎక్కించటం జరిగింది. రెండు మూడు నెలల్లో ఆర్.వో.బిలకు శంకుస్థాపన జరుగుతాయని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. అమృత భారత స్టేషన్ పథకం కింద పదిహేను రోజుల్లో విజయవాడ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులకి సంబంధించి 850 కోట్ల రూపాయాలతో టెండర్లు పిలవనుండటం తను సాధించిన అద్భుత విజయంగా భావిస్తున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్ చెప్పారు. విజయవాడ పార్లమెంట్ ఎంపీ గా కేశినేని శివనాథ్ పదవీ బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తి అయిన సందర్భంగా మంగళవారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపి గా తను ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను సుపరిపాలనలో తొలి అడుగు పేరుతో రూపొందించిన పుస్తకాన్ని టిడిపి నాయకులతో కలిసి విడుదల చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎంపీగా ఏడాది పూర్తి చేసుకోవటం చాలా ఆనందంగా వుందన్నారు. ఎంపీ సీటు ఇచ్చి పార్లమెంట్ కి పంపించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎన్డీయే కూటమి నేతలు డిప్యూటీ సీఎం , బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ పురందేశ్వరి కి దన్యవాదాలు తెలియజేశారు. అలాగే ఈ ఏడాది ప్రయాణంలో తనకి తోడుగా నిలిచిన పార్లమెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యేలకు, సేవా కార్యక్రమాల సమయం నుంచి అండగా నిలిచిన ప్రాతికేయు మిత్రులకు, ఎన్టీఆర్ జిల్లా ప్రజలకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీగా తొలిసారి కావటంతో అవగాహన పెంచుకోవటానికి, పరిస్థితులను అర్థం చేసుకోవటానికి నెలన్నర సమయం పట్టిందన్నారు. అధికారులు, నాయకులతో కో ఆర్డినేట్ చేసుకుంటా అందరితో కలిసి ప్రయాణించటం ఆనందంగా వుందన్నారు.. ఈ సంవత్సరం కాలంలో విజయవాడ నగరాభివృద్ధి పై దృష్టిపెట్టినట్లు తెలిపారు.

**ఏడాదిలో ఎనిమిది ఆర్.వో.బిలకు డిపిఆర్** అమృత భారత్ స్టేషన్ పథకం కింద శాటిలైట్ స్టేషన్లుగా అభివృద్ధి చేసిన గుణదల, రాయనపాడు రైల్వే స్టేషన్లను త్వరలో ప్రధాని చేతుల మీదుగా ప్రారంభం కాబోతున్నాయన్నారు. ముందుగా రాయనపాడు రైల్వే స్టేషన్ ప్రారంభమవుతుందన్నారు. రైల్వే శాఖ అధికారులతో గత ఆరునెలలుగా పోరాటం చేయటంతో విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలో పెండింగ్ లో వున్న రైల్వే పనులన్నీ పట్టాలు ఎక్కాయన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో రెండు సార్లు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను కలిసి అమరావతి లో భాగమైన విజయవాడ రైల్వే స్టేషన్ అభివృద్ధి ఎంత ముఖ్యమో వివరించటం జరిగిందన్నారు. సెంట్రల్ నియోజకవర్గంలో ఎన్నో సంవత్సరాల నుంచి పరిష్కారం కాని గుణదల రెండు ఆర్.వో.బిలు, మధురానగర్ దగ్గర ఒక ఆర్.వోబి. ఓల్డ్ రాజేశ్వరరావు పేట దగ్గర ఒక ఆర్.వోబి. వెస్ట్ - సెంట్రల్ నియోజకవర్గాలు కలిపే ఎర్రకట్ట వంతెను నాలుగు లైన్ల వంతెన గా నిర్మించేందుకు డిపిఆర్ తయారు చేయించటం జరిగిందన్నారు.అలాగే రాయనపాడు, కొండపల్లి మూడు ఆర్.వో.బిలకు కూడా డిపిఆర్ తయారు చేయించినట్లు తెలిపారు. అదే విధంగా కొండపల్లి రైల్వే స్టేషన్ లో ప్లాట్ పామ్స్ అభివృద్ధి చేయటం జరిగిందన్నారు. ఈ రైల్వే లైన్ల అభివృద్ధి విషయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సహాయంతో ఈ రైల్వే పనులను నిర్వర్తించటం జరిగిందన్నారు.

**జాతీయ రహదారుల అభివృద్ధి** తొలి పార్లమెంట్ సమావేశాల్లోనే సీఎం చంద్రబాబు తో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ని కలిసి మహానాడు రోడ్డు నుంచి నిడమానురు వరకు 6.3 కిలో మీటర్ల మేరకు ఫ్లై ఓవర్ శాంక్షన్ చేయించుకు రావటం జరిగిందన్నారు. మెట్రో ప్రాజెక్ట్ రావటం వల్ల ఫ్లై ఓవర్ పనులు ప్రారంభం కావటంలో ఆలస్యం జరిగిందన్నారు.నేషనల్ హైవే అధికారులు విజయవాడ హైదరాబాద్ మధ్య సిక్స్ లైన్ రహదారిని అవుట్ రింగ్ రోడ్ వరకు నిర్మిస్తామంటే ... ..వారితో పోరాడి గొల్లపూడి వరకు ఆరు లైన్లు రహదారి కొనసాగించే విధంగా నేషనల్ హైవే అధికారులను ఒప్పించటం జరిగిందన్నారు. ఈ మేరకు డిపిఆర్ సంస్థ కూడా ఆదేశాలు జారీ చేయటం జరిగిందన్నారు. నేషనల్ హైవే, రైల్వేస్ కారణంగా విజయవాడ నగరంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్య కలగకుండా వుండేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

**ఆటోనగర్ కి వంద కోట్ల రూపాయిలు** ఫ్లై ఓవర్ , మెట్రో పనులు కారణంగా ఆటోనగర్ లోకి లారీ రాకపోకలకి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసిన ప్రత్యామ్నాయ రోడ్ల అభివృద్ధికి సీఆర్డీయే వంద కోట్ల రూపాయలు సూత్రప్రాయంగా ఆమోదించటం జరిగిందన్నారు. ఆటోనగర్ నుంచి నిడమానురు , పోరంకి నుంచి ఆటోనగర్ , శక్తి కళ్యణ మండపం నుంచి ఆటోనగర్ రహదారులతో పాటు మహానాడు రోడ్డు చివర వరకు , బల్లెం వారి వీధి రోడ్లు విస్తరణ పనులు కోసం ఈనిధులు వినియోగిస్తారని తెలిపారు. లక్షల మందికి పైగా కార్మికులు జీవనోపాధి పొందుతున్న ఆటోనగర్ లోకి ఇరవైనాలుగు గంటలు లారీల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తో కలిసి కృషి చేయటం జరుగుతుందన్నారు.విజయవాడ నగరాన్ని సుందరీకరణ చేసేందుకు . కాలువ శుభ్రం చేయటంతోపాటు, ..పారిశుద్యం మెరుపర్చటం పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు . ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించేందుకు అవసరమైన ప్రాంతాల్లో వంతెన విస్తరణ తో పాటు,,కొత్త వంతెనలు నిర్మించబోతున్నట్లు తెలిపారు. విజయవాడ లో డ్రైనేజీ, స్ట్రామ్ వాటర్ సమస్య తోపాటు మంచినీటి సమస్యలు లేకుండా డిపిఆర్ సిద్ధం చేయించినట్లు తెలిపారు. రాబోయే రెండు మూడుఏళ్లలో కొండ ప్రాంతానికి మంచినీళ్లు, స్ట్రామ్ వాటర్ సమస్య పరిష్కరిస్తామన్నారు. కొండ ప్రాంతాల్లో ఉన్న వారు ఇబ్బందులు పడకుండా మంచి నీరు పైకి పంపేలా ఏర్పాటు చేయబోతున్నట్లు వివరించారు.

**స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, ఎన్.ఎ.సి బ్రాంచ్ కోసం కృషి** భవన నిర్మాణ కార్మికులు ఎక్కువ వుండే ఈ ప్రాంతంలో కార్మికులు నైపుణ్యం పెంపొందించే విధంగా ఎన్.ఎ.సి బ్రాంచ్ అమరావతి రాజధాని ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి కే సీఎం చంద్రబాబు, మంత్రి నారాయణ తో చర్చించామని, ఐదారు నెలల్లో ఒక తుది రూపు తీసుకువస్తామన్నారు. ..

**కనకదుర్గమ్మ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్** ఎమ్మెల్యే సుజనా చౌదరితో కలిసి కనకదుర్గ గుడి...ఆలయం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 28వ తేదీన జరిగే సమావేశంలో మాస్టర్ ప్లాన్ పై ఒక నిర్ణయం తీసుకోబోతున్నట్లు చెప్పారు.భక్తులు కూర్చొనేందుకు వీలుగా వెయిటింగ్ హాల్స్, కారు పార్కింగ్ , టూ వీలర్ పార్కింగ్ కి పదకొండు అంతస్తుల భవనం, పాత ప్రదేశంలోనే కేశఖండశాలను పునరుద్దరించే విధంగా మాస్టర్ ప్లాన్ వుండనున్నట్లు తెలిపారు రెండేళ్లల్లో వచ్చే కృష్ణా పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచే రోడ్లు, ఘాట్ ల అభివృద్ధి పై దృష్టి సారించినట్లు తెలిపారు. నగరవాసుల వినోదం కోసం ప్రతి ఏడాది ఒక ఫెస్ట్ నిర్వహించే అంశం కలెక్టర్ లక్ష్మీశా చర్చించినట్లు తెలిపారు.

**పారిశ్రామిక అభివృద్ధి** ఎపీ ఏరోస్పేస్, రక్షణ సలహాదారు డాక్టర్ సతీష్ రెడ్డి తో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఐదారుసార్లు ఇండస్ట్రీ మీట్ పెట్టడం జరిగిందన్నారు.. డిఫెన్స్ కమిటీలో తాను ఉండటం వల్ల రాష్ట్రానికి ఢిఫెన్స్ బ్రహ్మోస్, బిడిఎల్ వంటి సంస్థలు రాయలసీమ, కోస్తా ప్రాంతంలోరావాలని కృషి చేస్తున్నట్లు తెలిపారు.దాదాపు 17 ఢిపెన్స్ పి.ఎస్.యుల్లో 12 ఢిపెన్స్ పి.ఎస్.యులతో మాట్లాడాను.. దాదాపు మచిలీపట్నంలో కూడా గోవా షిప్ యార్డ్ వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు జగ్గయ్యపేట , నందిగామ లో రెండు వేల ఎకరాల్లో ఢిపెన్స్ క్లస్టర్ ను సీఎం చంద్రబాబు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు.

**విమానాశ్రయ అభివృద్ధి**
గత ఐదేళ్లలో విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎలాంటి అభిశృద్ధి జరగలేదన్నారు.. ప్రతి నెల సమీక్షా సమావేశాలు నిర్వహించి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తో కలిసి అరవై నుంచి డెబ్బై శాతం పనులు పూర్తి అయ్యే విధంగా కృషి చేశామన్నారు.. మూడు నెలల్లో వారణాసి...అహ్మదాబాద్ కొచ్చిన్, గోవా, పుణే లకు విమాన సర్వీసులు అందుబాటులోకి రాబోతున్నాయని తెలియజేసేందుకు గర్వంగా వుందన్నారు.

**క్రీడాభివృద్ధి** జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాల్లో మైదానాలను తన సొంత నిధులతో ఆధునీకరించి...లాంగ్ జంప్ ఫిట్స్ తయారు చేయటంతో పాటు,,,ఎనిమిది రకాల క్రీడా వస్తువులను పంపిణీ చేయటం జరిగిందన్నారు. రాబోయే కాలంలో ప్రతి గ్రామం...ప్రతి వార్డ్ లో క్రికెట్ పోటీలు నిర్వహించి..తన సొంత నిధులతో బహుమతులుగా 700 క్రికెట్ కిట్స్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇందిరాగాంధీ స్టేడియం కు రూ. 28 కోట్లు ఖేలో ఇండియా పథకం కింద నిధులు తీసుకురావటం జరిగిందన్నారు. అలాగే డిసెంబర్ లో నేషనల్ బ్యాడ్మింటన్ షిప్ విజయవాడ లో జరగనుందన్నారు. తనని నమ్మి గెలిపించిన ప్రజల కోసం కష్టపడి పనిచేస్తానని, ప్రజా జీవితంలో ఎదురయ్యే ఒడిదుడుకులను ఆనందంగా తీసుకుంటానన్నారు. విజయవాడ పార్లమెంటు అభివృద్ధి లో విలువైన సూచనలు ఎవరు ఇచ్చినా స్వీకరించటంతోపాటు అమలు చేస్తానన్నారు.,రాబోయే నాలుగేళ్ల ల్లో అభివృద్ధి ద్వారా తన పని తీరుతో ప్రజలు పెట్టిన నమ్మకాన్ని నిజం చేసి చూపిస్తానన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు పుస్తకావిష్కరణలో ఏపీ బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వయిజరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి చెన్నుపాటి గాంధీ, కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, మాజీ ఫ్లోర్ లీడర్ ఎరుబోతు రమణ, టిడిపి సీనియర్ నాయకులు నరసింహాచౌదరి, హుడా మాజీ చైర్మన్ టి.ప్రేమనాథ్, టిడిపి నాయకులు మాదిగాని గురునాథం, పీతా బుజ్జి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# శరవేగంగా బుడమేరు అభివృద్ధి పనులు

**జనసేన అధికారం ప్రతినిధి అక్కల రామ్మోహనరావు (గాంధీ)**



**ఇబ్రహీంపట్నం, జూన్ 24(వార్తా ప్రభ ప్రతినిధి):**బుడమేరు అభివృద్ధి పనులు శరవేయంగా జరుగుతున్నాయని, త్వరలోనే పనులు పూర్తవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు జనసేన పార్టీ అధికార ప్రతినిధి మరియు మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి అక్కల రామ్మోహన్ రావు ( గాంధీ). మంగళవారం నాడు బుడమేరు గండ్లను పూడుస్తూ ఆధునికరిస్తున్న పనులను ఆయన పరిశీలించారు. అధికారులతో మాట్లాడారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత సంవత్సరం వరదలు కారణం గా బుడమేరు మరియు పోలవరం కాలువ కు గండ్లు పడి విజయవాడ పరిసరాల ప్రాంతాలు ముంపునకు గురి ప్రాణ నష్టం, ఆర్థికంగా నష్టం జరిగిందని,నియోజకవర్గం లో తాగు నీరు, సాగు నీరు 50 చెరువులు గండ్లు పడి వ్యవసాయం కి ఇబ్బంది కలుగుతుంది అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గండ్లను పూడ్చిందని తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, ఎంపీ కేసినేని శివనాథ్ (చిన్ని), కూటమి నాయకులు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే గండ్లు పుడ్చాలి లేకపొతే రాబోయే వర్షాలు కు ఇబ్బందులు ఎదుర్కోవాలి కోరామని తెలిపారు. వెంటనే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించి 40 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.ప్రస్తుతం పనులు సరళంగా జరుగుతున్నాయి త్వరలోనే పూర్తవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు గాంధీ.

# ప్రజారోగ్యమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్**



**విజయవాడ పశ్చిమ జూన్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలోని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనేది ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని అందుకోసమే అనారోగ్యం బారిన పాడిన వారికి వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు, ఎల్ఓసి పత్రాలను అందజేస్తున్నామని ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ అన్నారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన ఎల్. ఓ. సీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) పత్రాన్ని భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమినేతలతో కలిసి అందజేశారు.52 వ డివిజన్ మల్లికార్జున పేటకు చెందిన ఆకుల దివ్య (34 ) లంగ్ క్యాన్సర్ తో బాధపడుతూ ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. తనకి మరింత మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలపడంతో ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం సాయం కోసం దరఖాస్తు చేసుకోగా రూ 24 లక్షల 24 వేల విలువైన ఎల్ఓసి పత్రాన్ని బాధితురాలి తండ్రికి అందజేశారు త్వరితగతిన ఎల్.ఓ.సి మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి కు బాధితురాలి తండ్రి కృతజ్ఞతలు తెలిపారు.ఎన్డీఏ కూటమి నేతలు పచ్చి పులుసు వెంకట శివప్రసాద్, అవ్వారు బుల్లబ్బాయి, దాడి మురళీకృష్ణ, వీర్ల వాసు, హెన్రీ, రామకృష్ణ, బండి లక్ష్మీ, రౌతు రమ్య ప్రియ,దొడ్ల రాజా, సప్పా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా జిల్లా కార్యక్రమం ఓల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ లో స్థానం



**మచిలీపట్నం జూన్ 24 (వార్తాప్రభ)**యోగాంధ్ర మాస ఉత్సవాలలో సుప్రసిద్ధ నాట్యమైన కూచిపూడి నృత్య భంగిమను అత్యధిక మందితో వినూత్న రీతిలో యోగా ఆసనాలు చేయించినందుకుగాను వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నందు చోటు దక్కించుకోగా, దానికి సంబంధించిన అభినందన ధ్రువపత్రాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా కృష్ణాజిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు అందుకున్నారు. ఇంతటి గౌరవప్రదమైన కార్యక్రమ నిర్వహణకు విశిష్ట కృషి చేసిన జిల్లా యంత్రాంగాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

# వాహనదారులకు అవగాహన కల్పించిన ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాసరావు



**జగ్గయ్యపేట జూన్ 24 (వార్తప్రభ)**పట్టణం లోనిబస్టాండ్ సమీపంలో ఎన్టీఆర్ సర్కిల్ దగ్గర ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాసరావు తన సిబ్బందితో కలిసి త్రిబుల్ రైడింగ్, మైనర్ లో డ్రైవ్ చేయడం, బండి డాక్యుమెంట్స్ లైసెన్సు లేకుండా డ్రైవ్ చేయడం, ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిని పెండింగ్ చలానా ఉన్నవారిని ఆపి తనిఖీలు చేసి మైనర్ పిల్లలకు కౌన్సిలింగ్ ఇచ్చి మరోసారి రోడ్డుపైకి లైసెన్స్ లేకుండా మైనార్టీ తీరకుండా రోడ్డుపైకి వస్తే బండి సీజ్ చేస్తామని అలాగే త్రిబుల్ రైడింగ్ చేసిన ఉపేక్షించేది లేదని ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాసరావు అవగాహన కల్పించారు.

# దమ్మాయిగూడ నూతన కమిషనర్ గా వెంకట్ రెడ్డి,

శుభాకాంక్షలు తెలిపిన దమ్మాయిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పరామారావు, మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేతా రాజు ముదిరాజ్,



**దమ్మాయిగూడ, జూన్ 24:**(వార్త ప్రభ)దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయంలో నూతన కమిషనర్ గా వెంకట్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పరామారావు, మరియు మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మరియు బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు ఈగ శ్వేత రాజు ముదిరాజ్, నూతన కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఆరవ వార్డు మాజీ కౌన్సిలర్ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సమ్మిరెడ్డి, మరియు దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం, తదితరులు పాల్గొన్నారు.

# రేపు కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా విస్తృత సమావేశం



**ఇబ్రహీంపట్నం, జూన్ 24 (వార్తా ప్రభ ప్రతినిధి):** కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం ఈ నెల 26న మధ్యాహ్నం 3 గంటలకు విజయవాడ ఐలాపురం పక్కన రామ ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బొర్రా కిరణ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి పీసీసీ చీఫ్ వై.ఎస్.షర్మిల రెడ్డి, రాష్ట్ర స్థాయి నాయకులు హాజరవుతారని చెప్పారు. జిల్లాలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

# 30వ తేదీ లోపు రొట్టెల పండుగ ఏర్పాట్లు అన్ని పూర్తి చేస్తాం.

- **గత ఏడాదికి మించి నిర్వహించాలన్న తపన మాకు ఎప్పుడూ ఉంటుంది.**
- **అతిథి దేవోభవ అన్న సూక్తిని గుర్తించుకొని నెల్లూరు ప్రజలు సహకరించాలి.**
- **వందలాదిమంది టీడీపీ నాయకులు కార్యకర్తలు వాలంటీర్లుగా పనిచేస్తున్నారు.**
- **షేక్. అబ్దుల్ అజీజ్, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు.**



**నెల్లూరు జూన్ 24 (వార్తాప్రభ)**నెల్లూరు నగరంలోని బారాషహీద్ దర్గాలో జరుగుతున్న రొట్టెల పండుగ ఏర్పాట్లను ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించి లోటుపాట్లను గుర్తించి వాటిని సరిదిద్దుకోవాలని అధికారులను ఆదేశించారు. 30వ తేదీ లోపు ఏర్పాట్లు పూర్తిచేయాలని ముందుగా వచ్చే భక్తులకు సైతం ఎటువంటి అసౌకర్యం కలగకూడదని సూచించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, రొట్టెల పండుగ కోసం నిర్వహిస్తున్న ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించామని, ప్రతి సంవత్సరం పండగ ఎంత బాగా నిర్వహించినా గత ఏడాదికి మించి నిర్వహించాలన్న తపన ఉంటుందని తెలిపారు. అధికారులు మారుతుంటారు కాబట్టి వారిని సమీక్షించి అవసరాలు తెలియజేస్తుంటామని, 30వ తేదీలోపు ఏర్పాట్లు అన్ని పూర్తి చేస్తామని తెలిపారు.రొట్టెల పండుగ వల్ల నెల్లూరు ప్రజలు ఇబ్బంది పడటం సహజమేనని, అతిథి దేవోభవ అన్న సూక్తినీ గుర్తుంచుకొని ప్రజలందరూ సహకరించాలని కోరారు. తాను, మంత్రులు ఆనం, నారాయణ, ఎంపీ వీపీఆర్ శాసనసభ్యులు శ్రీధర్ రెడ్డి లు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని దిగ్విజయం చేస్తామని తెలిపారు. వందలాదిమంది నాయకులు కార్యకర్తలు వాలంటీర్లుగా పనిచేస్తున్నారని మంచి కార్యానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సేవ చేస్తున్న వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ, జోన్ల వారీగా ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభమయ్యాయని అధికారులు జోన్ల వారీగా విడిపోయి పనిచేస్తున్నారని తెలిపారు. నెల్లూరు రూరల్ మరియు నగర నియోజకవర్గాల కమిటీ సభ్యులను వాలంటీర్లను జోన్లవారీగా విభజించి బాధ్యతలు అప్పచెప్తామని తెలిపారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకుంటామని కార్యక్రమాన్ని దిగ్విజయం చేస్తామని తెలిపారు. వారితోపాటు జాఫర్ షరీఫ్, సాబీర్ ఖాన్, శంషుద్దీన్, సమీ హుస్సేనీ, అస్లాం, రియాజ్, ఖాదర్ భాషా, తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు రైతుల ఖాతాల్లోకి 48 గంటల్లోపే నగదు జమ

**● పొగాకు రైతులకు అండగా కూటమి ప్రభుత్వం ● మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన నల్ల బర్లీ పొగాకు కు సంబంధించి 273 కోట్ల నగదు విడుదలకు రాష్ట్ర క్యాబినేట్ ఆమోదం ● తొలివిడత గా 100 కోట్ల నగదు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం ● సీఎం చంద్రబాబు చొరవ, మంత్రి అచ్చెన్నాయుడు పనితనంతో రైతుల ఇంట ఆనందం ● మంత్రి అచ్చెన్నాయుడుకు కృతజ్ఞతలు తెలిపిన పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ● కూటమి ప్రభుత్వం లో రైతు రాజులా బ్రతకాలి ● వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



**అమరావతి, జూన్ 24 (వార్తాప్రభ)**బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాలను పెంచి కొనుగోలు వేగవంతం చేస్తున్నామని, రైతులకు 48 గంటల్లోపు నగదును జమ చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఈరోజు జరిగినటువంటి రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో పొగాకు కొనుగోలుకు సంబంధించి 273 కోట్ల రూపాయల విడుదలకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందని, తక్షణమే 100 కోట్ల రూపాయలను విడుదల చేసిందని మంత్రి అచ్చెన్న వెల్లడించారు. ఈ సందర్భంగా విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుపై మార్క్ ఫెడ్ వ్యవసాయశాఖ అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ,కొనుగోలు కేంద్రాల వద్ద ఏ ఇబ్బందులు కలుగకుండా చూస్తున్నామని తెలిపారు. రైతుల నుంచి ప్రతి ఆకు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, సీఎం యాప్ లో రైతుల పేర్ల నమోదు వేగంగా చేపడుతున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు కొనసాగుతుందని, ఇప్పటివరకు బాపట్ల జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో రోజుకు 30 మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు జరుగుతుందని, దీనిని 50 మెట్రిక్ టన్నులకు పెంచేలా అధికారులు సన్నద్ధం అవ్వాలని సూచించారు. సీఎం యాప్ లో ఇంకొల్లు, యద్దనపూడి, మార్టూరు కు చెందిన రైతులు సుమారు 3000 మంది రిజిస్టర్ అయ్యారని, వీరి కొరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వారిని మ్యాపింగ్ చేయాలన్నారు. అదేవిధంగా మిగిలిన ప్రాంతాల్లోని పొగాకు రైతుల వివరాలను యాప్ లో రిజిస్టర్ చేయాలని అధికారులకు సూచించారు. యాప్ లో నమోదైన రైతుల దగ్గర నుండి పొగాకు కొనుగోలుకు తేదీలను కేటాయించడమైందన్నారు. రైతులు వారికి కేటాయించిన తేదీల్లో మాత్రమే పొగాకును కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు. ఒకవేళ వారు వారికి కేటాయించిన తేదీల్లో తీసుకురాని యడల వారికి మాన్యువల్ గా కొనుగోలుకు అవకాశం కల్పించాలని ఆయన మార్క్ ఫెడ్ అధికారులకు సూచించారు.

# ఆధ్యాత్మిక, ధర్మదాన జీవన విధానాన్ని కొనసాగించాలి

హంపి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి



**జగ్గయ్యపేట జూన్ 24 (వార్తప్రభ)** ఆధ్యాత్మిక ,ధర్మ, దాన జీవన విధానాన్ని అవలంబిస్తూ నిత్య శివనామ స్మరణ చేసే వారికి సకల శుభాలు చేకూరుతాయని శ్రీశ్రీశ్రీ జగద్గురు ఆదిశంకరాచార్య, హంపి పీఠాధిపతి శ్రీ విరూపాక్ష విద్యారణ్య భారతి మహాస్వామి భక్తులకు అనుగ్రహ సంభాషణ చేశారు. మంగళవారం జగ్గయ్యపేట మండలంలోని పవిత్ర కిష్టా నది తీరంలో కొలువైయున్న శ్రీ కోటిలింగా హరిహర మహా క్షేత్రంలో కామాక్షి సమేత పంచముఖ అమృత లింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ సమీపంలో హంపి స్వామివారి ఆశ్రమ భవనం వార్షికోత్సవ సందర్భంగా ఆశ్రమ భవనంలో భక్తులకు అనుగ్రహ సంభాషణ చేశారు. ధర్మమార్గంలో జీవిస్తూ, తమకు తోచిన సహాయాన్ని ఆపదలో ఉన్నవారికి అందించాలని అన్నారు. హంపి స్వామివారికి విశ్రాంత కార్య నిర్వహణ అధికారి ధూళిపాళ్ల సుబ్రహ్మణ్యం దంపతులు పండ్లు అందజేసి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు హంపి స్వామి వారు ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి సిహెచ్ హరి దుర్గా నాగేశ్వరరావు, శ్రీకాంత్ ,అర్చకులు , మఠం శివాలయం ఆలయ ప్రవేట్ కమిటీ ప్రతినిధులు, జగ్గయ్యపేట ప్రాంతంలోని వేద పండితులు ,బ్రాహ్మణులు, భక్తులు పాల్గొన్నారు

# దిశా సమావేశంలో పాల్గొన్న శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట, జూన్ 24 (వార్తప్రభ)** నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మంగళవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన దిశా (జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ) సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి ఎన్టీఆర్ జిల్లా పార్లమెంట్ సభ్యులు మరియు దిశా చైర్ పర్సన్ కేశినేని శివనాథ్ (చిన్ని) అధ్యక్షత వహించగా, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ మరియు దిశా మెంబర్ సెక్రటరీ అయిన లక్ష్మీ షా సమీక్ష సమావేశాన్ని అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల పురోగతి మరియు అమలును సమీక్షించడం జరిగింది.సమావేశంలో జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ ముఖ్యంగా ఈ విషయాలను ప్రస్తావించారుఅమృత్ 2.0 పథకం ద్వారా తాగునీటి సరఫరా మెరుగుదల,స్మార్ట్ సిటీ అభివృద్ధి కార్యక్రమాల పురోగతి మరియు ప్రణాళికలు.అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగేందుకు సంబంధిత శాఖల సమన్వయం అవసరమని ఆయన సూచించారు.ఈ సమావేశానికి జగ్గయ్యపేట మునిసిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మరియు మునిసిపల్ కమిషనర్ డి. తులసి వెంకట కృష్ణరావు కూడా హాజరై, పట్టణాభివృద్ధి కార్యక్రమాలపై నివేదికను సమర్పించారు.జిల్లా అభివృద్ధికి సంబంధించిన అన్ని శాఖల సమన్వయంతో ప్రజల సంక్షేమం దిశగా ముందుకు సాగాలని సమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ కృతనిశ్చయంతో అభిప్రాయపడినారు

# విపత్తు నిర్వహణ చర్యలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర





**విజయవాడ పశ్చిమ జూన్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రకృతి విపత్తు నివారణ చర్యలు విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి అని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. మంగళవారం ఉదయం తన పర్యటనలో భాగంగా నేతాజీ బ్రిడ్జ్ కృష్ణలంక ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విపత్తు నివారణ చర్యల్లో భాగంగా కృష్ణానది వద్ద ఉండే కృష్ణలంక ప్రాంతం ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.తదుపరి కృష్ణలంక ప్రధాన రహదారి, సాయిబాబా గుడి వద్ద ఉన్న అన్న క్యాంటీన్ ను పరిశీలించారు, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా త్రాగునీటి సరఫరా ఆహారంలో నాణ్యత పారిశుధ్య నిర్వహణ సక్రమంగా ఉండాలని అన్నారు.ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం సిబ్బంది పాల్గొన్నారు

# డంప్‌యార్డ్ రహిత నగరంగా - జగ్గయ్యపేట.

ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)




**జగ్గయ్యపేట జూన్ 24 (వార్తప్రభ)** ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఎన్.టి.ఆర్. జిల్లా ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అధ్యక్షతన జరిగిన "స్వచ్ ఆంధ్ర" సమావేశానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్వచ్ ఆంధ్ర చైర్మన్ పట్టాభి , ఎన్.టి.ఆర్. జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా , జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర రంగాపురం , మున్సిపల్ కమిషనర్ డి.టి.వి. కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.సమావేశంలో స్వచ్ ఆంధ్ర చైర్మన్ పట్టాభి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని చెత్త కుప్పల రహిత రాష్ట్రంగా మార్చేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న పలు కీలక నిర్ణయాలను వివరించారు. ఆయన ప్రసంగిస్తూ అక్టోబర్ 2వ తేదీ లోపు ఎన్.టి.ఆర్. జిల్లాలో 2 క్లస్టర్లు ప్రారంభించి, ప్రతిరోజూ సేకరించబడే చెత్తను అక్కడ ప్రాసెస్ చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. అంతేకాకుండా జగ్గయ్యపేటలో లెగసీ వ్యర్థాల తొలగింపు పనులు జూలై మొదటి వారంలో ప్రారంభమవుతాయని, తద్వారా జగ్గయ్యపేటను పూర్తిగా డంప్‌యార్డ్ రహిత నగరంగా మార్చనున్నట్లు చెప్పారు. ప్రతిరోజూ సేకరించబడే చెత్తను ఎలక్ట్రిక్ కంపాక్టర్ల ద్వారా కొత్త క్లస్టర్లకు తరలించేందుకు అవసరమైన ఎలక్ట్రిక్ కంపాక్టర్లను కూడా స్వచ్ ఆంధ్ర అందించనుందని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , మున్సిపల్ మంత్రి నారాయణ మార్గదర్శకత్వంలో పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, జగ్గయ్యపేటను పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దేందుకు తమ వంతు సహకారాన్ని అందిస్తామన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత -పొదుపు సైబర్ క్రైమ్స్ పై అవగాహన




**చేజర్ల జూన్ 24 (వార్తాప్రభ)** గ్రామీణులు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండాలని వెలుగు ఏపీఎం సుజీవన ట్రీస్ స్వచ్ఛంద సేవ సంస్థ సెక్రటరీ షేక్.అహ్మద్ కోరారు.ఎంపీడీఓ కార్యాలయంలో ఆర్బీఐ వారి సౌజన్యంతో పొదలకూరుకి చెందిన ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ బ్యాంకు ఖాతాదారులకు ఆర్థిక అక్షరాస్యత సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలంటూ అవగాహన సదస్సు నిర్వహించారు. బ్యాంక్ సేవలు ఆర్థిక మోసాలపై అవగాహన కల్పించారు.సంస్థ రిసోర్స్ పర్సన్స్ కె.వెంకటేశ్వర్లు ఎ.చంద్రశేఖర్ మాట్లాడుతూ అపరిచితుల నుంచి వచ్చే మేసేజ్‌లు ఫోన్ కాల్స్‌కు స్పందించవద్దన్నారు.ఫోన్‌కు వచ్చే ఓటీపీ డెబిట్ కార్డుల పిన్ సీవీవీ వంటి నంబర్లు ఇతరులకు చెప్పవద్దన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీలు సుధాకర్ నారాయణమ్మ వీఓఏ ట్రీస్ ప్రెసిడెంట్ నౌరాజ్ బ్యాంకు ఖాతాదారులు స్థానికులు పాల్గొన్నారు.

# కోటితీర్థంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం






**చేజర్ల జూన్ 24 (వార్తాప్రభ)** మండలంలోని కోటితీర్థం యనమదల రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం జరిగింది.ఈ కార్యక్రమంలో పి.హిమబిందు మాట్లాడుతూ అధిక మోతాదులో రసాయన ఎరువులు వాడటం వలన నేల చౌడు బారుతుందని తెలియజేశారు.అందుకు గాను పచ్చి రొట్ట ఎరువులు జీలుగలు జనుము పిల్లి పెసర ఎరువులు వాడాలని తెలియజేశారు. పంటకు అనుకూలంగా ఉండడమే కాకుండా నేల ఆరోగ్యం మంచి దిగుబడికి ఆధారం నేల చౌడు భారీన పడిన నారుమడిలో నారు కట్టలు తెగిపోకుండా ఉండడానికి జిప్సం వాడవలెనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సుజాత విఎఎ వి.హేమలత హాసన్ కుమార్ మరియు రైతులు పాల్గొన్నారు.

# చిట్టి బాబుకు శుభాకాంక్షలు తెలిపిన మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ మునియ్య



**ఇబ్రహీంపట్నం, జూన్ 24(వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత మొట్టమొదటి చైర్మన్ గా ఎన్నికైన చెన్నుబోయిన చిట్టిబాబు ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వాసం మునియ్య. చిట్టిబాబును శాలువా మరియు పుష్పగుచ్ఛంతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు మునియ్య. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ లో బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఎప్పుడు పెద్దపీట వేస్తారని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్ఫూర్తితో ప్రతి ఒక్కరు పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకునేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైలవరం మాజీ జడ్పిటిసి దొండపాటి రాము,ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద మురళీమోహన్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు గరికపాటి జైపాల్, టిఎన్టియుసి జిల్లా సెక్రెటరీ కూచిపూడి దిలీప్ కుమార్, పులి దాసు,మైలవరం నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు కొత్తపల్లి ప్రకాష్, బొక్కినాల బెనర్జీ, నల్లమోతు సుందరం, తదితరులు పాల్గొన్నారు.

# రహదారి విస్తరణ పనులు వేగవంతం చేయండి : యార్లగడ్డ



**గన్నవరం : జూన్ 24 (వార్తాప్రభ)** గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్లో రహదారి విస్తరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అధికారులను ఆదేశించారు. విజయవాడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రహదారి విస్తరణ పనుల పురోగతిపై మంగళవారం రాత్రి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు రహదారి పై ఉన్న ఆక్రమణలను తొలగించిన సంగతి పాఠకులకు తెలిసిందే. ఈ నేపథ్యంలో రహదారి ఆక్రమణలు తొలగించిన భాగంలో రహదారి అంచులను డ్రైనేజీ నిర్మాణం, విద్యుత్ లైన్లు ఏర్పాటు డివైడర్ల నిర్మాణం డివైడర్ పై పచ్చదనం ఏర్పాటు గురించి అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి ఈ రహదారిని అత్యంత సుందరంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ రహదారిపై మళ్ళీ ఆక్రమణలకు తావు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రహదారి విస్తరణకు నిధుల కొరత ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్న ఆయన అత్యంత నాణ్యత ప్రమాణాలతో పనులు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. నియోజకవర్గ కేంద్రమైన గన్నవరం నడిబొడ్డున ఉంటూ,విమానాశ్రయానికి సమీపంలో ఉన్న ఈ రహదారి అందంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం తహసిల్దార్ శివరావు, ఎంపీడీవో స్వర్ణలత, ఏఈలు దాసు, శ్రీహరి, సుజాత, వెంకట్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**అనకాపల్లి, జూన్ 24, (వార్తాప్రభ)** : అనకాపల్లి జిల్లా పరవాడ మండలం లంకెలపాలెం జంక్షన్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.వైజాగ్ నుండి అనకాపల్లి వెళ్తున్న లారీ ఒక కారును బలంగా ఢీ కొట్టింది. కారులో నలుగు రు వ్యక్తులు ఉండగా అక్కడికక్కడే ఇద్దరు మృతి చెందారు.

# డంపింగ్ యార్డు రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చుదిద్దుతాం

● పైలట్ ప్రాజెక్టుగా ఎన్టీఆర్ జిల్లా ఎంపిక ● క్లస్టర్ విధానం అమలుకు జిల్లాలో శ్రీకారం ● అక్టోబర్ 2వ తేదీన స్వచ్ఛతా దినోత్సవం రోజున ప్రారంభోత్సవం ● గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా వినూత్న విధానం ● రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభిరామ్



**విజయవాడ, జూన్ 24 (వార్తాప్రభ) :** రాష్ట్రాన్ని డంపింగ్ యార్డ్ లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లాలో ప్రయోగాత్మకంగా రెండు క్లస్టర్లను ఏర్పాటు చేస్తున్నట్లు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కె.పట్టాభిరామ్ అన్నారు. డంపింగ్ యార్డ్ రహిత జిల్లాగా ఎన్టీఆర్ జిల్లాను తీర్చిదిద్దే లక్ష్యంగా విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య), కొలికపూడి శ్రీనివాసరావు, జగ్గయ్యపేట, నందిగామ, తిరువూరు, కొండపల్లి మునిసిపల్ కమిషనర్లతో నగరంలోని కలెక్టరేట్‌లో మంగళవారం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభిరామ్ సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభిరామ్ మాట్లాడుతూ వ్యర్థాల నిర్వహణ (వేస్ట్ మేనేజ్‌మెంట్)లో భాగంగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రయోగాత్మకంగా రాష్ట్రంలోనే తొలి జిల్లాగా ఎన్టీఆర్ జిల్లాను డంపింగ్ యార్డ్ ఫ్రీ జిల్లాగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో క్లస్టర్ విధానం అమలుకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యుల సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో జిల్లాలో రెండు క్లస్టర్లు ఏర్పాటు చేయనున్నామన్నారు. విజయవాడ నగర పాలక సంస్థ మినహా జగ్గయ్యపేట, నందిగామ, తిరువూరు, కొండపల్లి పట్టణ స్థానిక సంస్థలతో పాటు ఐదు వేలకు పైబడి ఉన్న దాదాపు 75 ప్రధాన గ్రామపంచాయతీలను గుర్తించి రెండు క్లస్టర్లుగా విభజించి ఏ రోజు కారోజుకే వ్యర్థాల ప్రాసెస్ అయ్యే విధంగా మోడల్ రూపొందించామన్నారు. జగ్గయ్యపేట, నందిగామ, కొండపల్లి నగర పంచాయితీలు వాటి పరిధిలోకి వచ్చే గ్రామాలు, తిరువూరు, మైలవరంతో పాటు పక్కనున్న నూజివీడుకూడా కవరయ్యేలా క్లస్టర్లను రూపొందించడం జరిగిందన్నారు. అక్టోబర్ 2వ తేదీ స్వచ్ఛతా దినోత్సవం రోజున తొలి క్లస్టర్‌ను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రాన్ని, అందులో భాగంగా జిల్లాను డంపింగ్‌యార్డ్ రహిత జిల్లాగా చేయాలనే గట్టి పట్టుదలతో ఉన్నామన్నారు. ఇందుకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ అన్ని విధాలుగా పూర్తి సహకారం అందిస్తున్నామని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభిరామ్ అన్నారు. సమావేశంలో జగ్గయ్యపేట మునిసిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కమిషనర్ డీటీవీ కృష్ణారావు, తిరువూరు ఛైర్‌పర్సన్ కె.నిర్మల, కమిషనర్ కె.మనోజ్, కొండపల్లి ఛైర్‌పర్సన్ సీహెచ్ చిట్టిబాబు, కమిషనర్ రమ్యకీర్తన, నందిగామ ఛైర్‌పర్సన్ మహాలక్ష్మి, కమిషనర్ నూకరాజు, డీపీవో పి.లావణ్య కుమారి తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగులకు తొలుత ప్రమోషన్లు ఇచ్చి బదిలీలు చేయాలని నిరసన ర్యాలీ






**గుడివాడ,జూన్ 24 (వార్తాప్రభ) :** సచివాలయ ఉద్యోగుల ప్రమోషన్లు ఇచ్చిన తర్వాతే బదిలీలు చేయాలని విల్లేజ్ అండ్ సచివాలయం పాంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షా, కార్యదర్శులు సిహెచ్ రాజ్, జి.శంకరరావు, ఉపాధ్యక్షులు కె.సునీత, కె.మనోజ్‌కుమార్, జి.గణేష్, ట్రజరీలు పి.రవికుమార్, పి.రోజా, ఎస్‌కె మున్వర్‌బాషాలు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని అన్ని సచివాలయంలో పనిచేస్తున్న విల్లేజ్ అండ్ సచివాలయం పాంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి ఆర్‌డివో కార్యాలయం వరకు నిరసన తెలిపి అనతరం ఆర్‌డివో బాలసుబ్రహ్మణంకు విన్నతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ గుడివాడ మున్సిపల్ పరిధిలోని సచివాలయ ఉద్యోగులకు జీవో నెంబర్ 5 ను మార్పులు చేసి సచివాలయ ఉద్యోగులకు వారి సొంత మండలాల్లో బదిలీలకు అవకాశం కల్పించాలన్నారు. ప్రమోషన్లు ఇచ్చిన తర్వాతే బదిలీలు, రేషనలైజేషన్ ప్రక్రియను ప్రారంభించాలన్నారు. సర్వీస్ రూల్స్ ప్రకారం ఉద్యోగులను ఏ శాఖలోకి తీసుకుంటారు, వారిని ఎలా సమీకరిస్తారో స్పష్టమైన నిర్ణయం ప్రభుత్వం ప్రకటించాలన్నారు. రేషనలైజేషన్ ప్రక్రియలో భాగంగా మిగులు ఉద్యోగులను డెప్యూటేషన్ విధానంలో కాకుండా శాశ్వత విధానంలో ఏ శాఖకు బదిలీ చేస్తారో స్పష్టమైన నిర్ణయం ప్రకటించాలన్నారు. ప్రతి సచివాలయ ఉద్యోగికి జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్‌ను వర్తింపజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, బాబీ, భారతీ, కె.మహాలక్ష్మి, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా ఆర్టీఈ అడ్మిషన్లు

● చర్చలతో అధికారుల కాలక్షేపం -ఎస్ఎఫ్ఎస్ఐ జిల్లా కార్యదర్శి సమరం



**గుడివాడ,జూన్ 24 (వార్తాప్రభ) :** విద్యాహక్కు చట్టం (ఆర్టీఈ) అడ్మిషన్లు అసంపూర్తిగా జరుగుతున్నాయని, పలుమార్లు కోర్టులు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ అడ్మిషన్ల ప్రక్రియలో అలసత్వం జరుగుతోందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్ సమరం ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం గుడివాడలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఆర్టీఈ అడ్మిషన్లను స్వీకరించేందుకు పాఠశాలల యాజమాన్యాలు నిరాకరిస్తున్నాయని, దీనివల్ల విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర నిరాశకు గురవుతున్నారన్నారు. అడ్మిషన్లను స్వీకరించని సంస్థలపై ప్రభుత్వం చర్యలు తీసుకుని విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. రాష్ట్రంలో ఆర్టీఈ(12) చట్టాన్ని ఉల్లంఘిస్తూ 1వ తరగతిలో 25 శాతం రిజర్వేషన్‌కు అర్హులైన వెనుకబడిన విద్యార్థులను పాఠశాలల ప్రవేశాలకు నిరాకరిస్తున్నాయన్నారు. మొదటి రౌండ్ లో 23,118 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించగా, 7,577 మంది విద్యార్థులు తల్లికి వందనం పథకం ప్రయోజనాలను కూడా ఇంకా చేరలేదన్నారు. 2వ రౌండ్ లో 8,583 సీట్లు కేటాయించారని తెలిపారు. ఫీజు రీఎంబర్స్ మెంట్ పెండింగ్ లో ఉందని, ఇంటి నుండి పాఠశాలలకు దూరం ఎక్కువని, ఫీజులో 50శాతం చెల్లించాలని తదితర కారణాలతో ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలల యాజమాన్యాలు అడ్మిషన్లను నిరాకరిస్తున్నాయని తెలిపారు. ఉన్నతాధికారులు సైతం చర్చల పేరుతో కాలయాపన చేస్తున్నారన్నారు. 600 పాఠశాలలకు నోటీలిచ్చామని ఏఎస్ పీడీ ప్రకటించారని, వారిపై తీసుకున్న చర్యలేమిటని ప్రశ్నించారు. ఈ అలస్యం వల్ల పిల్లల విద్యాహక్కును కాలరాస్తున్నారని దుయ్యబట్టారు. తల్లికి వందనం పథకం ప్రయోజనాలను కూడా కోల్పోతున్నారన్నారు. విద్యార్థులకు ప్రవేశం నిరాకరించడం కోర్టు అదేశాలను ధిక్కరించడమే అవుతుందన్నారు. ప్రభుత్వం, అధికారులు చోద్యం చూడకుండా వెంటనే అడ్మిషన్లను నిరాకరించే పాఠశాలల గుర్తింపును రద్దుచేసి క్రిమినల్ కేసులను బనాయించాలని సమరం డిమాండ్ చేశారు.

# పేకాడుతున్న నలుగురి అరెస్ట్ !

**గుడివాడ,జూన్ 24 (వార్తాప్రభ) :** గుడివాడ రూరల్ మండలం వలివర్తిపాడు గ్రామ శివార్లలోని తాటి చెట్లు కింద పేకాట ఆడుతున్న వారిపై పోలీసులు దాడి చేసి నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు రూరల్ ఎస్సై చంటిబాబు తెలిపారు. రూరల్ ఎస్సై సిబ్బందితో కలిసి ఆదివారం సాయంత్రం పేకాట ఆడుతున్న వారిపై దాడి చేసి నలుగురు వ్యక్తుల వద్ద పేక ముక్కలు, రూ. 4,150 నగదు, నాలుగు బైక్‌లను సీజ్ చేశామని పేర్కొన్నారు. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

# పెనుగంచిప్రోలు నుండి తెలంగాణ కు యదేచ్ఛగా అక్రమఇసుక రవాణా

- పట్టించుకోని ప్రభుత్వం అధికారులు, ప్రజాప్రతినిధులు





**పెనుగంచిప్రోలు, జూన్ 24 (వార్తాప్రభ) :** పగలు, రాత్రులు తేడా లేకుండా 24 గంటలు ఇసుక రవాణా చేస్తున్నారు. ప్రభుత్వ అనుమతులకు వ్యతిరేకంగా ఈ ఇసుక రవాణా జరుగుతున్నది. మ్యాన్ పవర్ ఉపయోగించకుండా 200 ప్రోక్లైన్ తో యదేచ్ఛగా రవాణా జరుగుతుంది. సంబంధిత మునేరు,ఇరిగేషన్ అధికారులు, గానీ,రెవెన్యూ,అధికారులు గానీ, మండల పరిషత్ ఎంపీడీవో గానీ, పోలీస్ అధికారులు పట్టించుకోవడం లేదు .దీనిలో ఉన్నటువంటి ఆంతర్యం ఏమిటి..? అని స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం,ఆదివారం భక్తులు అమ్మవారి దర్శనానికి వేలాది వాహనాల్లో ఎక్కువ సంఖ్యలో రావటం జరుగుతుంది. కానీ ఈ ట్రాక్టర్లు పై ఇసుక తోలేవారు కనీసం ట్రాక్టర్ పైన ఎలాంటి పట్టా కూడా కట్టకుండా అతివేగంగా నడుపుతున్నారు. అంటే అధికారులు ఇష్టమైతే ఏదైనా చేయొచ్చా ...? అని భక్తులు, మండల ప్రజలు విమర్శల వం- షం గుప్పి స్తున్నారు. సామాన్యుడు ఇంత ఇసుక తీసేకపోతే ఎన్నో నిబంధనలు ఉంటాయి. అనే ఈ అధికారులు నిత్యం వారి కార్యాలయాల ముందుగుంటానే అతివేగంగా ట్రాక్టర్లు పోతున్న ఎందుకు పట్టించుకోవడం లేదు..? అంటే దానిలో మర్మమేమిటో ఉందని ప్రజలకు గుసగుసలాడుతున్నారు. ఈ గుసగుసలకు అధికారులు వెంటనే సమాధానం చెప్పాలని భక్తులు ప్రజలు కోరుతున్నారు. ఈ ఇసుక దోపిడీ అధికార పార్టీ వారే చేస్తున్నారని మండల ప్రజలు బహాటం గానే చెప్పుకుంటున్నారు, పెనుగంచిప్రోలు మునేటి రేవు, రేగులగడ్డ, రేవు. అనిగండ్ల పాడు, రేవు ల నుండి ఇసుక ట్రాకర్లు తో పెనుగంచిప్రోలు కు తెలంగాణ లోని మెదేపల్లి, మధిర, రకు తరలించు చున్నారు, అక్కడనుండి తెలంగాణ లోని పెద్ద పెద్ద నగరాలకు లారీలల్లో తరలించు తున్నారు..ఇప్పటి కయినా ప్రభుత్వం అధికారులు ఇసుక దోపిడీని అరికట్టాలని లేనిచో రాబోవు రోజులల్లో తగిన మూల్యం చెలించక తప్పదని ప్రజలు చెప్పుకుంటున్నారు..

# విద్యార్థులకు నోటు పుస్తకములు, స్టేషనరీ పంపిణీ..



**గుడివాడ,జూన్ 24 (వార్తాప్రభ) :** ఈరోజు శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో బి ఎస్ ఎన్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ బెండి సత్యనారాయణ శ్రీమతి కనకమహాలక్ష్మిల 26 వ పెళ్లిరోజు సందర్భంగా గుడివాడలోని ఎన్టీఆర్ కాలనీలో మోడల్ ప్రైమరీ స్కూల్ నందు చిన్నారి విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకములు స్టేషనరీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుడివాడ ట్రాఫిక్ ఏఎస్ఐ వి.భాగ్యవతి, గుడివాడ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోరిపర్తి నాగ సుబ్బారావు లు విచ్చేసి విద్యార్థులకు నోటు పుస్తకాలు మరియు స్టేషనరీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ కేసంశెట్టి అజయ్ కుమార్, యాదవ సంఘం రాష్ట్ర నాయకులు జాజుల మునీంద్ర, జాజుల తాతారావు లు స్కూల్ హెచ్‌ఎం రజిని, తూములూరి నాగమణి మరియు స్కూలు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యలు పరిష్కరించాలి



**గుడివాడ,జూన్ 24 (వార్తాప్రభ) :** పట్టణంలోని న్యూ గుడ్‌మెన్ పేట కాలనీలో పురపాలక సంఘ మంచినీటి కుళాయిలలో మురుగు నీరు వస్తోందని తక్షణం పరిష్కరించాలని సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఆర్‌సీపీ రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక న్యూ గుడ్‌మెన్‌పేటలో సోమవారం పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాంతంలో డ్రైనేజీల నుంచి మురుగునీరు పొంగి రోడ్లపైకి వస్తున్నందున అంటువ్యాధులు ప్రబలే అవకాశం వుందన్నారు. తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు లంకా సురేంద్ర, యేషయ్య మరియు వార్డు ప్రజలు ఏసుమణి, లిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి పన్ను చెల్లింపుపై వడ్డీ రాయితీ..

**గుడివాడ,జూన్ 24 (వార్తాప్రభ) :** గుడివాడ పురపాలక సంఘం పరిధిలోని 2025 -26 మొదటి ఆర్థిక సంవత్సరం ఈ నెల 30వ తేదీన ముగుయుచున్న కారణంగా పురపాలక సంఘానికి చెల్లించాల్సిన బకాయిలను చెల్లించు వారికి వడ్డీ రాయితీ కలదని మున్సిపల్ కమీషనర్ మనోహార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 30వ తేదీలోగా ఆస్తి పన్నులు, కుళాయి పన్నులు, ఖాళీ స్థలాల పన్నులు చెల్లించి, పురపాలక సంఘ ఆర్థిక అభివృద్ధికి సహకరించాలనీ కమీషనర్ కోరారు. ఆదివారం మరియు ఇతర సెలవు దినములలో కూడా గుడివాడ పురపాలక సంఘ కార్యాలయం నందు గల కౌంటర్ నందు పన్నులు చెల్లించవచ్చునని సదరు ప్రకటనలో తెలియజేశారు.

# జగన్మోహనరెడ్డిలో ఇప్పటికీ పశ్చాత్తాపం లేదు..

-ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



**అవనిగడ్డ,జూన్ 24 (వార్తాప్రభ) :** మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైయస్ జగన్మోహనరెడ్డిలో ఇప్పటికీ పశ్చాత్తాపం లేదని, ఆత్మవిమర్శ చేసుకోరని అవనిగడ్డ ఎమ్మెల్యే, ఏపీ అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ చైర్మన్ మండలి బుద్ధప్రసాద్ విమర్శించారు . మంగళవారం అవనిగడ్డలోని తమ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసీపీ కార్యకర్త సింగ య్య దుర్మరణం నేపథ్యంలో జగన్ వ్యాఖ్యలు ఆయనలోని మానవత్వ లోపానికి, బాధ్యత రాహిత్యానికి పరాకాష్టగా నిలుస్తున్నాయన్నారు. వైసీపీ పాలనలో ఎవరిపై అక్రమ కేసులు పెట్టలేదని జగన్ చెప్పుకోవ టం ప్రజలను మోసం చేయటమేనన్నారు. అవనిగడ్డ నియోజకవర్గంలో ఐదు వేల ఎకరాల సాగునీటి సమస్యపై తహసీల్దారుకు అర్జీ ఇస్తామంటే వైసీపీ ప్రభుత్వం అక్రమ అరెస్టు, పోలీస్ కవాతులతో భయానక వాతావరణం సృష్టించిన తీరు నియోజకవర్గ ప్రజలు మరిచిపోలే దన్నారు. అనేక ప్రజా సమస్యలపై తాను గళమెత్తిన ప్రతిసారీ తనతో సహా నియోజకవర్గంలోని టీడీపీ, జనసేన నాయకులను హౌస్ అరెస్టు నోటీసులు ఇచ్చిన వైసీపీ పాలకుల తీరు వారి ఓటమికి బాటలు వేసినా జగన్మోహనరెడ్డి ఆత్మ విమర్శ చేసుకోకపోవటం అతని ప్రవర్తనకు నిదర్శనం అన్నారు. రాష్ట్ర ప్రజల స్వేచ్ఛను హరించిన జగన్మోహనరెడ్డికి ప్రజలు ప్రజాస్వామ్య వజ్రాయుధం ఓటు హక్కుతో బుద్ధి చెప్పినా ఇంకా అదే ప్రవర్తనతో కొనసాగటం విచారకరమన్నారు. ప్రజా జీవితంలో ఉన్న వాళ్ళు బాధ్యతగా జీవించాలనే కనీస కర్తవ్యం మరిచిన జగన్ తన మాటలతో, చేతలతో సమాజాన్ని కలుషితం చేస్తున్నారన్నారు. పార్టీ అధినేతగా కార్యకర్తలను క్రమశిక్షణతో నడిపించాల్సింది పోయి పైశాచిక భాష, వికృత చేష్టలకు వారిని ప్రోత్సహించడం గమనించి ప్రజాతీర్పు తనకి వ్యతిరేకంగా వచ్చిందన్న సత్యాన్ని గమనించకుండా వ్యవహరించడం, అసాంఘీక శక్తులకు పరామర్శల పేరిట మద్దతు పలకడం ప్రజలందరూ గమనిస్తున్నారన్నారు. ఆంధ్ర రాజకీయాల్లో ఇలాంటి పరిస్దితి రావడం బాధాకరమని బుద్ధప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు నాలుగు అర్జీలు



**గుడివాడ,జూన్ 24 (వార్తాప్రభ) :** స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారం ద్వారా 4 గ్రీవెన్స్ అర్జీలు వచ్చినట్లు మున్సిపల్ కమీషనర్ సింహాద్రి మనోహర్ తెలిపారు. స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ప్రాపర్టీ టాక్స్ గురించి ఒకటి, హౌసింగ్ ఫర్ ఆల్ నుంచి ఒకటి, వాటర్ పైప్ లీకేజ్ నుంచి ఒకటి మరియు సర్వే నెంబరు నుంచి ఒకటి దరఖాస్తులు వచ్చాయని కమీషనర్ పేర్కొన్నారు. ఈ కార్యకమంలో అసిస్టెంట్ కమీషనర్ పి. శ్రీనివాసరావు, మునిసిపల్ ఇంజనీర్ ఎ.ఎస్.ఎన్ ప్రసాద్, అక్కౌంట్స్ ఆఫీసర్ జి.టి.నాయుడు, అస్సిస్టెంట్ సిటి ప్లానర్ వి. యేసు బాబు, మునిసిపల్ మేనేజరు బి. నిర్మల కుమారి, సి.ఎమ్.ఎమ్ మరియు వివిధ సెక్షన్లు సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

**గుడివాడ,జూన్ 24 (వార్తాప్రభ) :** మండల పరిధిలోని బిళ్లపాడు గ్రామంలో కార్మికులకు రెండు జత దుస్తులు అందించడం అభినందనీయమనీ గ్రామ ప్రత్యేకాధికారి మండల వ్యవసాయాధికారిణి బోలెం అనంతలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం బిళ్లపాడు పంచాయతీ కార్యాలయంలో ఐదుగురు పారిశుద్ధ్య కార్మికులకు రెండు జతల దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిళ్లపాడు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచటానికి సిబ్బంది ఎంతో శ్రమిస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వి.హరికృష్ణ, గ్రామ తెదేపా ఇంఛార్జి కర్రె గిరి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాడి పరిశ్రమ అభివృద్ధికి బ్యాంకర్లు ముందుకు రావాలి



**అమలాపురం,జూన్ 24 (వార్తాప్రభ) :** ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానురూ. 17,994 కోట్లతో వార్షిక బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగిందని,గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే రూ 3,706 కోట్లు అద నంగా ప్రతిపాదించినట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు.స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ ఆధ్వ ర్యంలో జిల్లా సంప్ర దింపుల కమిటీ (డీసీసీ), జిల్లా స్థాయి సమీక్ష కమిటీ (డీ ఎల్ ఆర్ సి) సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ ద్వారా పాడి పరిశ్రమ అభివృద్ధికి బ్యాంకర్లు సమన్వయంతో గేదెలు ఆవులు నిర్వహణ కొరకు రుణాలు సమృద్ధిగా అం దించాలని కోరారు. స్వయం సహాయక సంఘాల డిపాజిట్ నిధులు వారి ఆర్థిక అవసరాలకు విని యోగించుకునేందుకు బ్యాంకర్ల అవకాశం కల్పిం చాలని సూచిం చారు. టిడ్కో రుణాలు మూడు ప్రాజెక్టులకు పూర్తిస్థాయిలో అందిం చాలని సూచించారు. సిడ్బి ద్వారా స్వయం ఉపాధి కొరకు ఫుడ్ ప్రాసెసింగ్ ప్రాజెక్టులకు రుణాల కల్పన చేయాలన్నారు. బ్యాంకర్ల సమావేశాలకు ప్రభుత్వ పథకాల అమలు తీరుతనులపై పూర్తి అవగాహన ఉన్న బ్యాంకు అధికారులు మాత్రమే హాజరయ్యేలా ప్రాంతీయ మేనేజర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను సమర్థవంతంగా అమలు చేస్తూ ప లవంతమైన సమీక్షలు ద్వారా అర్హులందరికీ రుణాల కల్పన,ఆర్థిక అక్షరాస్యత పై అవగా హన పెంపొందిస్తూ జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని ఆయన సూచించారు 2025-26 ఆర్థిక సంవ త్సరానికి ప్రాధాన్య రంగానికి రూ.15,472 కోట్లు, మిగిలిన రంగాలకు రూ.2,523 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. రుణ ప్రతిపాదనలు బ్యాంకుల వారీగా లక్ష్యాలు చేరుకునేందుకు కృషి చేయాలన్నారు. ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త లక్ష్య సాధనలో కీలక భాగ స్వాములు కావాలనీ వినియోగదారుణ్ని ఉత్పత్తిదారునిగా చేసే పీఎం సూర్య ఘర్ విస్తృత అవగా హన కల్పించాల న్నారు.ప్రజా సంక్షేమం,ఆర్థిక ప్రగతి సమగాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వాలు అమలుచేస్తున్న పథకాలు, కార్యక్రమాలను విజయవంతం చేయడంలో బ్యాంకర్ల పాత్ర కీలకమన్నారు.ఈ ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన రూ. 17,994 కోట్ల వార్షిక ప్రణాళిక లక్ష్యాలను పూర్తిస్థాయిలో చేరుకునేందుకు బ్యాంకులు కృషిచేయాలన్నారు. ఈ సమావేశంలో2025-26 వార్షిక ప్రణాళికను ఆవి ష్కరించారు. జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ కేశవ వర్మ గత ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనలో వివిధ బ్యాంకుల పాత్ర, బ్యాం కింగ్ రంగానికి సంబంధించిన కీలక సూచికల్లో ప్రగతి, ప్రభుత్వ పథకాలకు సంబంధించి బ్యాంకు లింకేజ్ రుణాలు,ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలు తదితరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. 2025-26 ఆర్థిక సంవ త్సరానికి వ్యవసాయ రంగానికి రూ.11,934 కోట్లు, ఎంఎస్‌ఎంఈ రంగానికి రూ.2,871 కోట్లు రుణ లక్ష్యాలను ప్రతిపాదించినట్లు తెలిపారు. ఈ ఏడాది స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.1,237 కోట్ల మేర జీవనోపాధి రుణాలు మంజూరు జరుగు తున్నం దున వాటిని సద్వినియోగం చేసుకునేలా మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేలా జిల్లా అధికార యంత్రాంగం కృషిచే స్తోందని, ఇందులో బ్యాంకులు కూడా భాగ స్వాములై 100 శాతం లక్ష్యాల సాధన దిశగా కృషిచేయాలన్నారు. సేంద్రియ వ్యవసాయానికి ఉన్న ప్రాధాన్యతను దృష్టిలో ఉందుకొని రైతులకు రుణాలు మంజూరు చేయాల న్నారు. జిల్లా స్థూల విలున జోడిం పును పెంచేందుకు పశు సంవర్ధక,కొబ్బరి కోకో ఉద్యాన రంగాల్లో మంచి అవకాశాలున్నాయన్నారు. ఉపాధి హామీ పథకం అనుసంధానంతో ప్రతి గ్రామంలోనూ పెద్దఎత్తున ఉద్యాన పంటల సాగు దిశగా రైతులను ప్రోత్స హిస్తున్నట్లు తెలిపారు. ఉపాధి సృష్టితో పాటు పశు ఉత్పాదకతను పెంచేందుకు పాడి రైతులను పారిశ్రామిక వేత్తలుగా తీర్చి దిద్దేందుకు జాతీయ లైవ్ స్టాక్ మిషన్ పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా ఆర్థిక చేయూతతో ప్రోత్సహిం చాలన్నారు. రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ జోగుళ్ళ వేగేశ్వరరావు మాట్లాడుతూ కొత్తపేట నియోజకవర్గ పరిధిలో రూ 14, లక్షల 60 వేల డ్వాక్రా నిధులు దుర్వినియోగంపై ఆరా తీయగా సంబంధిత ఎస్బిఐ అధికారులు సమాధానం ఇస్తూ 16 డ్వాక్రా సంఘాలకు నిధులు మంజూరు సందర్భంలో బీమా సౌలభ్యం కలిగించడం జరిగిందని మూడు నెలల కాలవ్యవధిలో తిరిగి సంఘా లకు ఆయా నిధులు జమ చేయడం జరుగు తుందని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా 2025- 26 పొటెన్షియల్ వార్షిక క్రెడిట్ ప్లాన్ ను ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో ఆర్బిఐ జోనల్ అధికారి గిరిధర్,యు బి ఐ రీజినల్ మేనేజర్ రంగయ్య నాయుడు, జిల్లా స్థాయి అధికారులు బ్యాంకర్లు పాల్గొన్నారు.

# వెలగలేరు హైస్కూల్ కాలనీలో పడకేసిన పారిశుధ్యం

● కాలనీవాసులను పట్టిపీడిస్తున్న డ్రైనేజీ సమస్య ● డ్రైనేజీ సమస్య కు శాశ్వతంగా పరిష్కారం చూపించాలంటున్న కాలనీ వాసులు

స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర అంటూ అధికారులు ఆర్భాటంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలు, ర్యాలీలు కేవలం ప్రచారానికే పరిమితమవుతున్నాయి. కొన్ని గ్రామాలలోని కాలనీలలో పారిశుద్ధ్య సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉంది.ఈ కాలనీలలో డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్తం గా ఉండటంతో పారిశుద్ధ్య సమస్యతో కాలనీవాసులు సతమతమవుతున్నారు.ఇలాంటి కాలనీ ఒకటి ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం,వెలగలేరు గ్రామ శివారు జడ్పీ హైస్కూల్ పక్కన దర్శనమిస్తోంది.ఈ కాలనీలో నివాసముంటున్న ప్రజలను ఎన్నో ఏళ్లుగా డ్రైనేజీ సమస్య పట్టిపీడిస్తోంది. వివరాలలోకెళితే......





**జి.కొండూరు,జూన్ 24 (వార్తాప్రభ) :** మండలంలోని వెలగలేరు గ్రామ శివారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పక్కన ఉన్న కాలనీ లో ప్రజలు పారిశుధ్య సమస్యతో ఇబ్బంది పడుతున్నారు.ఇక్కడ డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో డ్రైనేజిలోని మురుగు నీరు ఎటు పోయే దారి లేక సీసీ రోడ్లపైనే రోజుల తరబడి నిలిచి ఉంటున్నాయి.ఈ మురుగునీటి లోనే విద్యార్థులు నడుచుకుంటూ పాఠశాల కు వెళ్లే పరిస్థితి నెలకొంది.మురుగునీరు నిల్వ ఉండటం వల్ల తీవ్రమైన దుర్వాసన రావడంతో పాటు దోమల ఉధృతి ఎక్కువయ్యింది.పారిశుద్ధ్య సమస్య జఠిలంగా మారడంతో విష జ్వరాలతో బాధపడుతున్నామని గగ్గోలు పెడుతున్నారు. వెలగలేరు గ్రామానికి చెందిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చనుమోలు సుబ్బారావు, మిక్కిలి శేషయ్య యర్రగుంట శ్రీనివాసరావు, పేయ్యల ప్రతాప్, కొవ్వల అశోక్ యర్రగుంట కోటయ్య, పెద్దిబోయిన నాగేశ్వరరావు, దాసరి గోపి , స్థానిక వాసులు,గౌర్రె నాగరాజు అరవింద్ నాయక్, భాష, యర్రగుంట దావీదు, పల్లె విజయ్ కుమార్,వేమూరి జోజి, షేక్ బాబు తదితరులు కాలనీని సందర్శించారు.తక్షణమే సంబంధిత శాఖ అధికారులు స్పందించి కాలనీలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

### డ్రైనేజీ నీళ్లు వెళ్లకుండా పక్కన రైతు అడ్డంగా కట్ట వేశాడు :

– గౌర్రె నాగరాజు



కాలనీలో డ్రైనేజీ నీళ్లు వెళ్లకుండా పక్కన రైతు సిసి రోడ్డు కు అడ్డంగా కట్ట వేశాడు. డ్రైనేజీలోకి నీరు పోవడానికి సరైన కాలువ లేదు. పక్కనే డ్రైనేజీ ఏర్పాటు చేసి మురుగునీటి పారుదలకు శాశ్వత పరిష్కారం చూపాలి. ప్రభుత్వ అధికారులు దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా ఫలితం లేదు. సమస్య చెబితే వచ్చి చూసి వెళ్లేవారే గాని పరిష్కారం చూపటంలేదు.

### డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి:

–అరవింద్ నాయక్



మా ఇబ్బందులను అర్థం చేసుకొని కాలనీలో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి. లేకుంటే కాలనీవాసులు అనేకమంది వ్యాధుల భారినపడి ప్రాణాలు కూడా కోల్పోయే ప్రమాదం ఉంది.

### పారిశుధ్య సమస్యపై అధికారులు దృష్టి సారించాలి:

–యర్రగుంట సుకుంద్ (వైసీపీ గ్రామ పార్టీ ప్రసిడెంట్–వెలగలేరు)



గ్రామ శివారు హై స్కూల్ పక్కన ఉన్న కాలనీలో పారిశుధ్య సమస్యతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.అధికారులు తక్షణమే స్పందించి పారిశుధ్యంపై దృష్టి సారించాలి. లేదంటే సమస్య ఇంకా జఠిలంగా మారే అవకాశం ఉంది. ఈ సమస్యను పరిష్కరించే దాకా పోరాడుతాం.

# ఘనంగా రాములమ్మ జన్మదిన వేడుక..

- శుభాకాంక్షలు తెలిపిన బీసీ నేత భేరి..





**హైదరాబాద్, జూన్ 24 (వార్తాప్రభ) :** తెలంగాణ ఉద్యమ నాయకురాలు రాములమ్మ పేరుతో గొప్ప ప్రతిష్ట సంపాదించుకున్న విజయశాంతి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ సర్పంచ్ ల సంఘం వేదిక అధ్యక్షుడు భూమన్న యాదవ్, బిసి నేత బేరి రామచంద్ర యాదవ్ బృందాలు లు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ, తెలంగాణ ఉద్యమ నాయకురాలు విజయశాంతి జన్మదిన ఉత్సవ వేడుకలు రాములమ్మ స్వగృహంలో అంగరంగ వైభవంగా జన్మదిన వేడుక ఘనంగా జరిగాయి. తెలంగాణ 33 జిల్లాల నుండి హైదరాబాద్ పట్టణం మరియు చుట్టు ప్రక్కల రంగారెడ్డి జిల్లా నాయకులు తెలంగాణ ఉద్యమకారులు ఎమ్మెల్సీ లు, ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. విజయశాంతి కి శాలువాలతో పూల బొకేలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ముఖ్యంగా రాములమ్మ కి మంత్రి పదవి రావాలని అన్ని విధాల మంచి జరగాలని కోరుకుంటూ బీసీ సంఘాల బీసీ కులాల ఐక్యవేదిక పక్షాన బేరి రామచంద్ర యాదవ్ మరొక్కసారి శుభాకాంక్షలు, అభివందనాలు తెలియజేశారు. విజయశాంతి నాయకత్వం వర్ధిల్లాలి.. రాములమ్మ జిందాబాద్.. విజయశాంతి జిందాబాద్.. రాములక్క జిందాబాద్.. అంటూ స్వగృహ ప్రాంగణం స్లోగన్లతో దద్దరిల్లింది. యువత కేరింతలు కొడుతూ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా మణులు, యువత అనేకమంది పాల్గొనడం శాలువాలతో పూల బొకేలతో సన్మానించడం జరిగింది.కేక్ కట్ చేస్తూ అందరూ ఆనందం పంచుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్కే సాయన్న ముదిరాజ్ (బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు), యువత అధ్యక్షులు కుమార్ యాదవ్, మరియు బత్తుల వరలక్ష్మి యాదవ్, అంబర్ పేట లక్ష్మీ యాదవ్, రాణి యాదవ్, కరుణ, పేరు సరస్వతి, మాధవి, సర్పంచుల పూర్వం వ్యవస్థాపక అధ్యక్షులు పందరి భూమన్న యాదవ్, పందరి గౌడ్, మాజీ సర్పంచ్, రమాదేవి, మాధవరెడ్డి, కరుణా శ్రీ , శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధి.. ఆర్థిక వృద్ధికి సోపానం

● ప్రతి మండలానికీ నైపుణ్య శిక్షణ కేంద్రం అవసరం ● పీఎం ఇంటర్న్‌షిప్, పీఎం సూర్యఘర్‌పై ప్రత్యేక దృష్టిపెట్టండి ● సమష్టి కృషి, సమన్వయంతో జిల్లా సమగ్రాభివృద్ధికి కృషిచేద్దాం ● యోగాంధ్ర స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో జిల్లా కృషి భేష్ ● దిశ కమిటీ సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)



**విజయవాడ సెంట్రల్,జూన్ 24 (వార్తాప్రభ) :** ప్రణాళికాబద్ధ ఆర్థిక పురోగతికి ముఖ్యంగా యువతలో నైపుణ్యాభివృద్ధి కీలకమని.. ప్రతి మండలంలో స్థానిక పారిశ్రామిక అవసరాలు, అభివృద్ధికి దోహదంచేసే వనరులను దృష్టిలో ఉంచుకొని నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన అవసరముందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. మంగళవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జగ్గయ్యపేట, తిరువూరు శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, కొలికపూడి శ్రీనివాసరావు హాజరైన ఈ సమావేశంలో వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు పురోగతి, భవిష్యత్తు కార్యాచరణ, సమస్యల గుర్తింపు, పరిష్కారానికి చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ.. ఎంపీగా ప్రమాణ స్వీకారం చేసి మంగళవారం నాటికి ఏడాది అయ్యిందని, ఈరోజు జిల్లా సమగ్రాభివృద్ధికి కీలకమైన దిశ కమిటీ సమావేశంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారం, సమన్వయంతో అమలవుతున్న పథకాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా ప్రణాళికలు రూపొందించడంతో పాటు పథకాలు, కార్యక్రమాల అమల్లో లోటుపాట్లను గుర్తించి సమస్యల పరిష్కారానికి కృషిచేసేందుకు ఈ సమావేశం ఉపయోగపడుతుందన్నారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు, అధికారుల సూచనలను పార్లమెంటు సమావేశాల ద్వారా కేంద్రం దృష్టికి తీసుకెళ్తానని, జిల్లా సమగ్రాభివృద్ధికి మరిన్ని నిధుల సాధనకు కృషిచేయనున్నట్లు తెలిపారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాకారానికి ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసికట్టుగా అడుగులేద్దామని పిలుపునిచ్చారు. జిల్లాలో పీఎం ఆవాస్ యోజన కింద 1,08,836 గృహాలు మంజూరుకాగా 75 శాతం గృహాల గ్రౌండింగ్ జరిగిందని.. 22,293 ఇళ్ల నిర్మాణాలుపూర్తికాగా, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయని అధికారులు వివరించగా.. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రాష్ట్ర ప్రభుత్వమిచ్చే అదనపు సాయాన్ని ఉపయోగించుకొని నిర్మాణాలను పూర్తిచేసుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని ఎంపీ సూచించారు.

**పెద్దఎత్తున కిసాన్ మేళాలు నిర్వహించాలి:** రైతు సేవా కేంద్రాల ద్వారా వరి, పచ్చిరొట్ట, అపరాల విత్తనాల పంపిణీ జరుగుతోందని.. అదేవిధంగా 2025–26లో 14,864 భూసార పరీక్షల నమూనాలు లక్ష్యం కాగా ఇప్పటివరకు 13,949 నమూనాలు సేకరించినట్లు వ్యవసాయ అధికారులు వివరించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా ఖరీఫ్ – 2025కు సంబంధించి పీఎం ఫసల్ బీమా యోజన పథకంపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికతను పరిచయం చేసేందుకు, దిగుబడులు తద్వారా ఆదాయాలు పెరిగేందుకు దోహదపడే కిసాన్ మేళాలను పెద్దఎత్తున నిర్వహించాలని, ఇందుకు అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని ఎంపీ సూచించారు. 2025–26లో 46,118 మంది రైతుల ద్వారా 21,993 హెక్టార్లను ప్రకృతిసాగులోకి తీసుకొచ్చే లక్ష్యాన్ని చేరుకునేందుకు కృషిచేయాలన్నారు.

**పీ4 విధానం అమల్లో జిల్లాను ముందు నిలిపేందుకు కృషి: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

పేదరిక నిర్మూలనకు వినూత్న విధానమైన పీ4 విధానం అమల్లో జిల్లాను ముందంజలో నిలిపేందుకు టీమ్ ఎన్టీఆర్ కృషిచేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఒక కుటుంబం–ఒక పారిశ్రామికవేత్త లక్ష్యాలను చేరుకునేందుకు వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఎంఎస్ఎంఈ పార్కుల ద్వారా జిల్లా పారిశ్రామికంగా మరింత ముందుకెళ్లేందుకు వీలుంటుందన్నారు. దిశ సమావేశంలో సాక్షమ్ అంగన్వాడీలు, మైలవరం, వీరుళ్లపాడు, ఇబ్రహీంపట్నం, జి.కొండూరు, ఎ.కొండూరు మండలాలను కవర్‌చేసే స్టార్టప్ విలేజ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ప్రోగ్రామ్ (ఎస్‌వీఈపీ) బ్లాక్, పీఎం విశ్వకర్మ యోజన, జిల్లాలో మూడు దశల్లో మంజూరైన 29 పీఎం శ్రీ స్కూళ్లు, గిరిజన ప్రాంతాల అభివృద్ధి పథకాల అమలు, పీఎం సూర్యఘర్, పీఎం ఇంటర్న్‌షిప్ తదితరాలపై ప్రభావవంతమైన చర్చ జరిగిందని.. సమావేశంలో లేవనెత్తిన అంశాలపై ప్రత్యేకంగా దృష్టిసారించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. సమావేశంలో జెడ్పీ సీఈవో కె.కన్నమనాయుడు, సీపీవో వై.శ్రీలత, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, డీఈవో డీఎంఎఫ్ విజయకుమారి, డ్వామా పీడీ ఎ.రాము, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, హౌసింగ్ పీడీ పి.రజనీకుమారి, డీఈవో యూవీ సుబ్బారావు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, మునిసిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు తప్పవు



**కోడూరు,జూన్ 24 (వార్తాప్రభ) :** మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు తప్పవని కోడూరు ఎస్ఐ చాణిక్య హెచ్చరించారు. మంగళవారం కోడూరులో పలు ప్రాంతాల్లో వాహనాలను తనిఖీ చేశారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లి దండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. మరోసారి మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు తప్పవని తెలిపారు. పెండింగ్ ఉన్న చలానాలను వెంటనే మీ సేవ కేంద్రం వద్ద కట్టించారు ఈ కార్యక్రమంలో రైటర్ హేమంత్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# యానాల సురేష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన వై.సి.పి. నేత దేవినేని



**పెనుగంచిప్రోలు, జూన్ 24 (వార్తాప్రభ) :** ఎన్.టీ.ఆర్. జిల్లా వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్ నందిగామ నియోజకవర్గ వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ మొండితోక జగన్మోహన్ రావు, జగ్గయ్యపేట నియోజకవర్గ వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు లు మంగళవారం జగ్గయ్యపేట నియోజకవర్గం, పెనుగంచిప్రోలు మండలం, అనిగండ్లపాడు గ్రామం కు వచ్చారు. ఇటీవల కాలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు యానాల సురేష్ ఆకస్మికంగా మరణించారు. వారి నివాసానికి వెళ్లి, వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించిన. వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్, నందిగామ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మరియు పార్టీ ఇన్ ఛార్జ్ మొండితోక జగన్మోహన్ రావు, జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్–ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు, వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వేల్పుల రవికుమార్, రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ (చిన్న), జిల్లా రైతు విభాగ అధ్యక్షులు ఏలూరి శివాజీ, రాష్ట్ర ఎంపీపీ సంఘాల అధ్యక్షులు మార్కపుడి గాంధీ, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు, పెనుగంచిప్రోలు మండల పార్టీ అధ్యక్షులు పొన్నం కోటేశ్వరరావు, జగ్గయ్యపేట మండలం పార్టీ అధ్యక్షులు బూడిద నర్సింహారావులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యానాల సురేష్ చనిపోవడం చాలా బాధాకరమని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆయన కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటుందని, కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, పార్టీలో వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన డిఐపిఆర్ఓ...

- డిఐపిఆర్ఓగా కె.వి. రమణరావు పదవీ భాధ్యతలు స్వీకరణ...





**విజయవాడ,జూన్ 24 (వార్తాప్రభ) :** సమాచార పౌర సంబంధాల శాఖ ఎన్టిఆర్ జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన కె.వి . రమణారావుకు మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఏలూరు జిల్లా సచామార పౌర సంబంధాల అధికారిగా పనిచేస్తున్న కె.వి. రమణరావును ఎన్టిఆర్ జిల్లాకు బదిలీ చేస్తూ సమాచార డైరెక్టర్ ఉత్వర్తులు జారీ చేశారు. ప్రస్తుతం జిల్లా పౌర సంబంధాల అధికారిగా పనిచేస్తున్న యు. సురేంద్రనాథ్ నుండి సోమవారం కె.వి. రమణరావు పదవీ బాధ్యతలను తీసుకున్నారు. ప్రభుత్వ శాఖలలో అత్యంత కీలకమైన సమాచార పౌరసంబంధాల శాఖలో డిఐపిఆర్‌ఓగా సమర్థవంతంగా పని చేసి ప్రభుత్వ పథకాలకు ప్రచారం కల్పించడంలోను అధికారులు, ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులకు మధ్య సమన్వయం చేస్తూ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కె.వి. రమణరావుకు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సూచించారు. జిల్లా కలెక్టర్‌ను కలిసిన వారిలో డిఐపిఆర్ఓ వెంట డి పి ఆర్ ఓ ఎస్. వి. మోహన్ రావు, డివిజనల్ పిఆర్ఓ కె. రవి, ఏవీఎస్ వి.వి. ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# యలమంచిలిని అభినందించిన టిడిపి నాయకులు



**కంకిపాడు,జూన్ 24 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన కంకిపాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు రాష్ట్ర డాక్యుమెంట్ రైటర్స్ లీగల్ సెల్ అధ్యక్షుడు, టిడిపి నాయకులు, యలమంచిలి కిషోర్ బాబు సామాజిక కార్యకర్త, సోషల్ వర్కర్ గా ఆపదలో ఉన్నవారికి చేసిన సేవలను గుర్తించి ఎన్టీఆర్ సేవ రత్న సంఘం వారు గుర్తించి ఈనెల 22వ తేదీన హైదరాబాద్, బషీర్ బాగ్ నందు ప్రెస్ క్లబ్బు లో నిర్వహించిన కార్యక్రమంలో సంఖ్యాశాస్త్ర నిపుణులు దైవజ్ఞ శర్మ చేతుల మీదుగా ఎన్టీఆర్ సేవ స్వర్ణ నంది, ఎన్టీఆర్ నేషనల్ ఎక్సెలెన్స్ అవార్డు, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు యలమంచిలి కిషోర్ బాబుని శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి అండగా నిలవడం అభినందనీయమన్నారు. మరెన్నో సేవా కార్యక్రమాలు చేసి ఉన్నత స్థానాలు అధిరోహించాలని కొనియాడారు. ఈ కార్యక్రమాలు గ్రామ టిడిపి అధ్యక్షులు చిట్టూరి నాగేశ్వరరావు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గోగినేని రమణ, టిడిపి ప్రతినిధులు పులి శ్రీనివాసరావు, రామారావు, కాకుమాను రమేష్, వీరంకి శ్యాము, బాజీ, విక్రం, నాగేశ్వరరావు, శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ గా గోన్నబత్తుల అరుణాకర్ బ్రహ్మ నందజీ



**కాకినాడ,జూన్ 24 (వార్తాప్రభ) :** విశాఖపట్నం జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ గా పనిచేస్తూ సాధారణ బదిలీలలో భాగంగా కాకినాడ జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ గా నియమితులైన గోన్నబత్తుల అరుణాకర్ బ్రహ్మ నందజీ మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మర్యాదపూర్వకంగా కలిశారు.

# అంగన్వాడి సెంటర్, మోడల్ ప్రైమరీ స్కూల్ లను ఎంపీడీవో తనిఖీ



**ఆగిరిపల్లి, జూన్ 24 (వార్తాప్రభ) :** ఆగిరిపల్లి లో అంగన్వాడి సెంటర్ మరియు మోడల్ ప్రైమరీ స్కూల్ లను ఎంపీడీవో భార్గవి తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రాల్లో స్టాక్ రిజిస్టర్,మొక్కలు తనిఖీ చేశారు . అంగన్వాడి కేంద్రాల్లో ములగ మొక్కలు మరియు తోటకూర నాటమని ఆదేశించారు. ప్రైమరీ స్కూల్లో స్టాక్ లిస్టు, బిల్స్ లిస్టు, రేషన్ అటెండెన్స్ ,రీడింగ్ స్కిల్స్, అన్ని తనిఖీ చేశారు. తనిఖీ చేసిన కేంద్రాల్లో తగు సూచనలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భార్గవి, మరియుఎంఈఓ లు పాల్గొన్నారు.



ఏపీ సెక్రటేరియట్ జి.ఎ.డి. లో సెక్షన్ ఆఫీసర్ గా పనిచేస్తూ సాధారణ బదిలీలలో భాగంగా కాకినాడ జిల్లా, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఉప కమిషనర్ గా నియమితులైన కోన శ్రీనివాస్ మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మర్యాదపూర్వకంగా కలిశారు.
–కాకినాడ,జూన్ 24 (వార్తాప్రభ) :

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188